# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో రావాలి

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**



2లో


సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




ఆదివారం 13, ఏప్రిల్ 2025 | 8 పేజీలు





# రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర సర్కార్



- రాష్ట్రాల హక్కులను హరించివేస్తూ పాలన సాగిస్తున్న బిజెపి
- విద్వేషాలు రెచ్చగొడుతున్న మతోన్మాద పాలకులపట్ల అప్రమత్తంగా ఉండాలి
- దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బలహీన వర్గాలు పై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలి
- సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రంపై తిరగబడాలి
- ప్రజాస్వామ్య పరిరక్షణకోసం నినదిద్దాం
- సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సుజాతనగర్లో భారీ ర్యాలీ
- మానవహారం నిర్మించి కేంద్రంపై నిరసనగళం విప్పిన సిపిఐ

వివరాలు 2 లో..



సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)- భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కార్చర్ల 147 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటిపైకి తెచ్చిన మన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనా సాగిస్తోందని, పార్లమెంటులో ఉన్న మందబలంతో ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న కేంద్ర సర్కారుపై ప్రజలు తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత నిరసనల పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.

## రైస్ పుల్లింగ్ మిషన్ పేరుతో
# ఘరానా మోసం

- పట్టుబడిన ముగ్గురు వ్యక్తులు
- మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ ఐ రాజేష్



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్ ) - రైస్ పుల్లింగ్ మిషన్ ఉన్నదని వేరే వ్యక్తులను నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని మోసం చేస్తున్న ముఠాను బూర్గంపాడు పోలీసులు పట్టుకున్నారు. బూర్గంపాడు ఎస్.ఐ. ఇ.రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.... ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి సారపాక కూడలి వద్ద పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు పాల్వంచ వాసి దొనకొండ సురేష్ బాబు , ఎస్.కె రహీం (భద్రాచలం), ఊర్ల శ్రీని వాసరావు లు అనుమానాస్పదంగా కనబడగా వారిని పట్టుకుని విచారించారు. ఈ క్రమంలో పట్టుబడిన వారి వద్ద రైస్ పుల్లింగ్ మిషన్ ఉన్నదని వేరే వ్యక్తులను నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని మోసం చేస్తూ ఉంటామని పోలీసుల విచారణ తేలింది.

2వ పేజీలో...



- 727.36 కేజీల గంజాయి స్వాధీనం
- అక్రమంగా తరలిస్తున్న లారీ సీజ్
- సీసీఎస్, వన్ టౌన్ పోలీసుల సంయుక్త తనిఖీ

# రూ. 3.68 కోట్ల గంజాయి పట్టివేత

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం మీదుగా అక్రమంగా తరలిస్తున్న గంజాయిని సీసీఎస్, వన్ టౌన్ పోలీసులు అడ్డుకున్నారు. జిల్లా మీదుగా గంజాయి రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు కొత్తగూడెం వన్ టౌన్ పరిధిలోని శేషగిరినగర్ వద్ద వన్ టౌన్, సీసీఎస్ పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. యూపీ 82 ఏటీ9894 నెంబర్ గల లారీని ఆపి తనిఖీ చేయగా, అందులో 727.360 కేజీల నిషేధిత పోలీసులు గుర్తించారు. ఈ గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో రూ 3కోట్ల 63లక్షల 68వేలు విలువ ఉంటుందని పోలీసులు తెలిపారు. లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ పూరి సింగ్ అదే ప్రాంతానికి చెందిన రవికుమార్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసి పాక చేరుకొని అక్కడ ఉన్న ఏడుగురికి ఈ నెల 8వ తేదీన నగదును ఇచ్చి 727.360 కేజీల గంజాయిని కొనుగోలు చేసేందుకు మాట్లాడుకున్నారు.

2లో



# రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**శాసనసభ్యులు జారే ఆదినారాయణ**

**పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ**

3లో

సూర్య
www.suryaa.com
ఆదివారం 13, ఏప్రిల్ 2025

# రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర సర్కార్

మొదటి పేజీ తరువాయి




డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సర్దార్ భగత్ సింగ్ చిత్రపాఠాలతో మండల కేంద్రంలో భారీ ప్రదర్శని నిర్వహించిన అనంతరం మానవాహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కులం కన్న దేశం మిన్న అని భావించిన భగత్ సింగ్ త్రయం లాంటి అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, స్వేచ్ఛాయుత భారతావనికి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాని డాక్టర్ అంబెద్కర్ అందించాడని అన్నారు. త్యాగధనుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగాన్ని స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిని నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, ఈడీ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ దక్షిణాది రాష్ట్రాలపై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. సవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు, మహిళలపై దాడులు ప్రమాదకర పరిస్థితుకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి దేశ సార్వభౌమత్వాన్ని మంటగలుపుతున్నారని, దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను సైతం యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే దుశ్చర్యాలకు కేంద్రం పూనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు అప్రమత్తమై కేంద్ర చర్యలను తిప్పికొట్టి దేశాన్ని బిజెపి నుంచి రక్షించుకోవాలను కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అయన కృషికి రాజకీయాలకు అతీతంగా సహరించాలని, కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని వారికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎమ్ ధనలక్ష్మి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, నాయకులు ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల రమేష్, టి పాపారావు, గణేష్, గోవిందు, ఉపేందర్, దుర్గ, మల్లేష్, రసూల్, అంకూస్, కొమారి కృష్ణ, మురళి, సాపావట్ రవి, మాన్యా తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### మాజీ ఎంపిపి కోండ్రు మంజు భార్గవి



**ఆళ్ళపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రతి ఆదివాసి విద్యార్థి, ఉద్యోగి ఎవరైనా తమ హక్కులు ప్రభుత్వ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మాజీ ఎంపిపి కోండ్రు మంజు భార్గవి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏఇడబ్ల్యూసిఎ జోగ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఆదివాసి సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక ఆదివాసి తమ చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటిని రక్షించుకునే అవకాశం ఉంటుందని దాని ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. చట్టబద్ధమైన హక్కులను వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం ఏర్పడుతుందన్నారు. 1/70 చట్టం పెసా చట్టం అటవీ హక్కుల చట్టం ఆదివాసీలకు చెందిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలంటే ఆదివాసీలందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. మండల కేంద్రంలో ఆదివాసీ కమ్యూనిటీ హాల్ తోపాటు కొమరం భీం విగ్రహం ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌర బోయిన సుబ్బారావు గొగ్గెల గాదేరాజు ఈసం సాంబశివరావు, జోగ సారయ్య, ఈసం సమ్మయ్య, బట్టు సురేష్, ఊకె కిషోర్, బాబు గోగ్గెల, బోజ్జయ్య, గొగ్గెల లక్ష్మయ్య, తాటి సత్యం, మోకల వెంకటేశ్వర్లు, కొమరం వెంకటకృష్ణ, ఈసం సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తోలకాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవు

### ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు



**కరకగూడెం, సూర్య( మేజర్ న్యూస్) –** రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు కల్పించే విధంగా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించిన..సమయంలో వాహనాల ద్వారా ఇబ్బందులు కల్పించిన కఠిన చర్యలు తప్పవని ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాత్రి సమయంలో అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుకను పెద్దవాగు నుంచి తోలకాలు తోలుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని, అక్రమంగా ఇసుక తోలకాలకు పాల్పడితే ట్రాక్టర్లతో పాటు, డ్రైవర్, ఓనర్ లపై కేసు నమోదు తప్పదని హెచ్చరించారు. రాత్రి సమయంలో కొందరు ట్రాక్టర్ యజమానులు మైనర్ పిల్లలకు మద్యం తాపించి అక్రమంగా ఇసుక తోలకాలు తోలిస్తున్నట్లు సమాచారం వస్తుందని, అటువంటి వాటిని సహించేది లేదని తెలిపారు. రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తోలకాలు తోలితే పోలిసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో రావాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్టీ నిర్వహించే రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. శనివారం మండలం పరిధిలోని దామరతోగు గ్రామంలో రజతోత్సవ సభ పోస్టర్ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో పార్టీ రజితోత్సవాన్ని కేంద్ర పార్టీ అట్టహాసంగా నిర్వహిస్తుందన్నారు. వరంగల్ జిల్లా ఎలక తుత్తి వద్ద జరిగే ఈ సభను పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా వచ్చి ప్రసంగించే ప్రసంగాన్ని తిలకించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్, కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమన్న, పార్టీ సీనియర్ నాయకులు, సుతారి సత్యం, కుంజ నాగేశ్వరరావు, పాయం శ్రీను, గడ్డం వీరన్న, తాటి కృష్ణ, బొమ్మెర్ల శ్రీను, గోగ్గల రాంబాబు, పొంబొన సుధాకర్, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర్ల సతీష్, మోకాళ్ళ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ పుల్లింగ్ మిషన్ పేరుతో ఘరానా మోసం

మొదటి పేజీ తరువాయి

అదే విదంగా చర్ల మండలంకు చెందినా కొమరం రాజబాబు (బతినపల్లి గ్రామం) అనే వ్యక్తికి కూడా రైస్ పుల్లింగ్ మిషన్ ఉన్నదని నమ్మించి అతని వద్ద నుండి రూ 1లక్ష తీసుకొని, అతను రైస్ పుల్లింగ్ మిషన్ ఇవ్వమని అడుగుతుండగా మరల రూ 1లక్ష తీసుకొని బుర్గంపాడు మండలం మణుగూరు క్రాస్ రోడ్ వద్దకు 2025 జనవరి 25 న సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో రమ్మనగా అతను వచ్చిన తర్వాత అతనిని కొట్టి అతని చేతులో ఉన్న రూ 1లక్ష బలవంతగా గుంజుకొని బ్రీజా కారులో జంగారెడ్డిగూడెం కు చెందిన నారాయణ తో కలసి వెళ్లిపోయామని పోలీసులు విచారణలో ఒప్పుకున్నారు. శనివారం భద్రాచలం లో ఇంకా ఎవరైనా అమాయక వ్యక్తులకు రైస్ పుల్లింగ్ మిషన్ గురించి చెప్పి వారిని నమ్మించి, డబ్బులు తీసుకుందామనే ఉద్దేశంతో భద్రాచలం వెళ్ళుచుండగా సారపాక సెంటర్ వద్దకు అనుమాన స్పదంగా ఉన్న ఈ ముఠాను పట్టుకున్నట్టు ఎస్ ఐ రాజేష్ తెలిపారు. ప్రజలు ఈ విదంగా రైస్ పుల్లింగ్ మిషన్, గుప్త నిధులు ఉన్నాయని,దొంగ నోట్లు మార్పిడి చేస్తామని అనే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి మోసపోవద్దని ఎస్సై రాజేష్ పే ర్కొన్నారు. అలాంటి వ్యక్తుల గురించి సమాచా రం తెలిసినచో వెంటనే పోలీస్ వారికి సమా చారం అందించాలని ఎస్ ఐ రాజేష్ కోరారు. ఈ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అదే విధంగా జంగారెడ్డిగూడెం చెందిన నారాయణ వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే వీరి వద్ద నుంచి రూ 1 లక్ష 90వేలు , మూడు సెల్ ఫోన్లను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సే రాజేష్ పేర్కొన్నారు.

# రూ. 3.68 కోట్ల గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

అక్రమ రవాణాకు అనుగుణంగా లారీ క్యాబిన్, ట్రక్కు మధ్య భాగంలో ఎవరికీ కనబడకుండా ఒక ఛాంబర్ ల తయారు చేసి అందులో గంజాయిని అమర్చుకొని భద్రాచలం, ఖమ్మం మీదుగా హైదరాబాద్ నుంచి ఆగ్రాకు నిషేధిత గంజాయిని లోడ్ చేసుకుని గుట్టుచప్పుడు కాకుండా బయలుదేరారు. ఒక లారీలో పెద్ద ఎత్తున గంజాయి తలరిస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. గంజాయిని అమ్మిన, కొనుగోలు చేసిన, రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసులు నమోదు చేయడంతో పాటు లారీని నిందితులకు సంబంధించిన మొబైల్ ఫోన్ లను సైతం పోలీసులు సీజ్ చేశారు. గంజాయి అక్రమ రవాణాలో పట్టుబడ్డ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా జిల్లాలకు చెందిన భూరి సింగ్, రవికుమార్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదే విధంగా గంజాయిని కొనుగోలు చేసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా జిల్లాకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి శివం గుప్తా పై, గంజాయిని అమ్మిన వ్యక్తులు కుర్ర సీతారాములు, వంతాల విశ్వనాథ్, వంతాల బాబురావు, కిలో చిన్నారావు, కిలో సాయిబాబు, కిలో శంకర్ రావు, బద్రి లపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బయలుదేరిన లారీని తెలంగాణ సరిహద్దులు దాటకుండా అత్యంత చాకచక్యంగా వన్ టౌన్ సీఐ కరుణాకర్, ఎస్ఐ విజయ, సిసిఎస్ ఇన్స్ పెక్టర్ రమాకాంత్, ఎస్ఐలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# హనుమాన్ జయంతిని పునస్కరించుకొని బైక్ ర్యాలీ



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** హనుమాన్ జయంతిని పునస్కరించుకొని చంద్రుగొండ మండల కేంద్రంలో హిందువులు బైక్ ర్యాలీ నిర్వహించారు. శనివారం చంద్రుగొండ మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి బస్టాండ్ సెంటర్ ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు, దామరచర్ల, అయ్యన్నపాలెం, ఆంజనేయస్వామి టెంపుల్ మీదుగా ప్రధాన సెంటర్ వరకు హనుమాన్ నామస్మరణతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహింద్ పరిషత్, హనుమాన్ భక్తులు, హిందువులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మసివాగు గుట్టపై హనుమంతుని జెండా కట్టి పూజలు చేసిన భక్తులు



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)–** హనుమాన్ జయంతి సందర్భంగా ఇల్లందు మండల పరిధిలోని మ మసి వాగు తండా గుట్టపై నూతనంగా హనుమాన్ జండా ను ఒక చెట్టుకు కట్టి కొందరు భక్తులు పూజలు నిర్వహించారు. మ సివాగు గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మానం తండా, మసివాగు సెంటర్, మసి వాగు తండా ప్రజలకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, రామచందర్,మోతిలాల్, వీరస్వామి, మదర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

### సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని పలు గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గుంపెన సొసైటీ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు అన్నారు. శనివారం అయన దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మకాలు జరిపి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలు రైతుల తప్పనిసరిగా పాటించాలని, 17 తేమ శాతం వచ్చిన తర్వాతే ధాన్యాన్ని తూరుపాలు పోయాలన్నారు లోడ్ అయిన బస్తాలను వెంటనే మిల్లర్లకు పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట రైతులు, సొసైటీ సిబ్బంది, తదితరులు అన్నారు.

## వన జీవి రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మృతి పట్ల ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కనకయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోరం మాట్లాడుతూ రామయ్య మరణం సమాజానికి తీరని లోటని, ముఖ్యంగా వనజీవిగా ఖమ్మం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన రామయ్య మరణాన్ని పర్యావరణ ప్రేమికులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవాళి మనుగడ కష్టమని భావించిన రామయ్య మరణం పర్యావరణ ప్రేమికులకే గాక యావత్ దేశా ప్రజలకు తీరనిలోడని కనకయ్య పేర్కొన్నారు. నేటి యువతకు రామయ్యను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని సూచించారు. పర్యావరణ రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## సిపిఎం ఆధ్వర్యంలో సమస్యల అధ్యయన యాత్ర

### పూబెల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

### ఇళ్ల నిర్మాణంకు రూ 15లక్షలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్





**ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్)-** సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమన్ని నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. పూబెల్లి, సుందరయ్య నగర్,నెహ్రు నగర్,రైటర్ బస్తీ, ఇల్లందుల పాడు,అదేవిధంగా మండల పైలట్ గ్రామంగా ప్రకటించిన పూబెల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంను సిపిఎం మండల బృందం వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ఆరు గ్యారంటీ ల అమలు తీరు పై అధ్యయనం నిర్వహిస్తున్నామని, ఆ క్రమలోనే పూబెల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. పుబెల్లిలో 80మందిని అర్హులుగా గుర్తించ్చారని ఈ గ్రామాన్ని పైలట్ గ్రామంగా ప్రకటించి నిర్మాణం చేయడం అభినందనీయమని,అదే తరహాలో ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కేటాయింపులు సరిపోవని, పునాదుల నిర్మాణానికే రూ 50వేల నుండి లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని కాబట్టి కేంద్ర ప్రభుత్వ స్కీమ్ ఆవాజ్ యోజన పథకాన్ని జోడించి రూ 15లక్షలు వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు రెక్కడితే కానీ డొక్కాడిని పరిస్థితి ఉందని కావున నిర్మాణంకు ముందే సగం బిల్లులను చెల్లించాలని కోరారు.ఈ అధ్యయన యాత్రలో తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్, కొడెం బోస్, అబ్బాస్, నాగరాజు, మమత, సోమ కృష్ణ,ఆడెపు కృష్ణ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం









### ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### శాసనసభ్యులు జారే ఆదినారాయణ

### పలువురికి సీఎం సహా నిధి చెక్కులు పంపిణీ

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం చంద్రుగొండ మండలంలోని దామరచర్ల గ్రామంలో గానుగుపాడు సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్నవడ్లకు గిట్టుబాటు ధరతో పాటు బోనసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే రైతులు వద్ద నుంచి సేకరించిన సన్న వడ్లను కంట్రోల్ షాపుల ద్వారా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు కూడా మొద్దు వడ్లను వేయడం తగ్గించి సన్న వడ్లపై మొగ్గు చూపాలన్నారు. అనంతరం అక్కడి నుంచి పోకలగూడెం ప్రాథమిక పాఠశాలలో గేయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో రూ 10 లక్షలతో ఏర్పాటు చేసిన జిమ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బానోతు రవి కి అత్యవసర వైద్యం కోసం రూ 1 లక్ష 40వేలు విలువైన ఎల్ఓసి చెక్కును ఆయనకు అందజేశారు. అలాగే పలు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం గురించి పార్టీ శ్రేణులకు విధివిధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జై బాపు జై భీమ్ జై సవిధాన్ మండల ఇన్చార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నల్లమోతు రమణ, కీసరి కిరణ్ రెడ్డి, సంకా శంకర్, కాశి, విశ్వనాథ్, ఆర్.కే, బి కోటేశ్వరరావు, మండల యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, మెకానిక్ చారి, ఏఈఓ శ్రీనివాస్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## వైభవోపేతంగా బాలాజీ కళ్యాణం..





### స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం శనివారం స్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ అభిషేకం పుష్పర్చిన అష్టోత్తరం గోత్రనామార్చనలు నిర్వహించారు ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వేంకటేశ్వర స్వామి కళ్యాణం సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి కలియుగ దైవాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయాన్ని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. ఆయన వెంట బాలాజీ ఆలయ మాజీ చైర్మన్- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు, తదితరులు అన్నారు.

## ఐటీసీ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు

### సమస్యల పరిష్కారానికి మరింత కృషి

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు







**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) –** సారపాకలోని ఐటీసీ కర్మాకారానికి చెందిన సి.ఎస్.ఆర్. నిధులతో మరిన్ని అభివృద్ధి కార్య క్రమాలు చేపడతామని పినపాక ఎమ్మెల్యే పా యం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బూర్గం పాడు మండలంలోని రూ.15 లక్షల అంచనాతో నిర్మించిన నూతన అంగన్వాడి కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే పాయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులకు ఐటిసి నిధులు కేటాయించడం సంతోషదాయకమని ఆయన అన్నారు. ఐటీసీ సిఎస్ ఆర్ విధులతో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. లక్ష్మీపురంలో రూ 15 లక్షల ఖర్చుతో సిఎస్ఆర్ నిధులతో అం గన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు ఆయ న తెలిపారు.అనంతరం అంగన్వాడి పరిసర ప్రాంతంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని సంద ర్శించి స్టాప్ నర్సులతో మాట్లాడి పలు సమస్యల ను ఎమ్మెల్యే పాయం అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని అందించాలని అన్నారు. అనంతరం నూతన బస్ షెల్టర్ను ప్రారంభించారు. బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ జంక్షన్ లో రూ.10 లక్షల ఖర్చుతో ఐటిసిసి ఎస్ ఆర్ నిధులతో నూత నంగా నిర్మించిన బస్ షెల్టర్ ను ప్రారంభించారు.అనంతరం కృష్ణ సాగర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పాయంకు పలు సమస్య లు తెలపగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐటిసి అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఛంగల్ రావు, ఐటీసీ గుర్తింపు కార్మిక సంఘం, టిఎన్టియుసి ప్రెసి డెంట్ కనక మేడల హరిప్రసాద్, బూర్గంపాడు ఎంపీడీవో జమలారెడ్డి,బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దు గ్గంపూడి కృష్ణా రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## జై బాపు- జై భీమ్- జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– రాజ్యాంగ పరిరక్షణ కోసం జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాల గురించి నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి స్వాతంత్ర్య పోరాటం లో కాంగ్రెస్ చేసిన కృషి, స్వాతంత్రం తర్వాత దేశ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు గురించి ప్రజలకు వివరించాలన్నారు. అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకోవడం వలన రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేస్తున్నారన్నారు. బిజెపి చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. అనంతరం సమావేశానికి హాజరైన వారితో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షు, కార్యదర్శులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుక లను ఇల్లందు ఏరియాలో ఘనంగా నిర్వహించాలి



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఇల్లందు ఏరియాలో ఘనంగా నిర్వహించాలని ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య కోరారు. శనివారం జిఎం కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణ కమిటీ సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. ఇల్లందు ఏరియాలో ఏప్రిల్-14న డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా జెకె కాలనీ బస్ స్టాప్ ఎదురుగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 09.30ని.ల నుండి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని, అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఉద్యోగులకు, విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. కావున ఉద్యోగులందరూ పాల్గొనాలని అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణ కమిటీ సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఆర్.వి నరసింహారాజు, డిజిఎం పర్సనల్ జీవి. మోహనరావు, డీ జీఎం వర్క్ షాప్ నాగరాజు నాయక్, డీ వై ఎస్.ఇ(సివిల్) వెంకటేశం, ఎస్సీ లైజనింగ్ అధికారి కే.శ్రీనివాసరావు, ఎస్టి లైజనింగ్ అధికారి ఉండం బ్రహ్మం, ఎస్సీ-ఎస్టీ అసోసియేషన్ కమిటి సభ్యులు వి కిషన్, బి.రామారావు, బి.శ్రీనివాస్, ఎల్. ఈర్య, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో నవీన్ రాథోడ్ జన్మదిన వేడుకలు





యువ నేత కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కేక్ తినిపించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మెన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్, డిసిసి జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ నవీన్ రాథోడ్ చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నవీన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి యువ నేత నవీన్ రాథోడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ జూలూరుపాడు మండల ఇన్చార్జి ఏనుగుల అర్జున్ రావు, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఓ బిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, పిసిసి మెంబర్ వద్దే నారాయణ, కాంగ్రెస్ నాయకులు ధరావత్ రాంబాబు, వెంగన్నపాలెం మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక నాయక్, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి గుగులోత్ శ్రీనివాసరావు, వాంకుడోత్ కిషన్ నాయక్, నున్నా రంగారావు, లేళ్ళ గోపాల్ రెడ్డి, వేల్పుల నరసింహారావు, హరి, ఆనగంటి లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుకుల కళాశాల వార్షికోత్సవం...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల-కళాశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. గురుకులం ప్రిన్సిపల్ టి బాల రాజు జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల కళాశాల 1984లో ప్రారంభమైందని అప్పటినుండి గురుకులంలో ఎంతో మంది విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్నారని, మన గురుకుల విద్యార్థి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోధించిన చరిత్ర మన గురుకులానికి ఉన్నదని, ప్రతి ఒక్క విద్యార్థి పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి శ్రీ గురుకులానికి మన గురుకులం ఎంపికైందని . విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం గురుకులాలకు అన్ని రకాలుగా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురుకులంలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆహ్లాదంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## వన జీవి రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన రేగా కాంతారావు



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి పర్యావరణ ప్రేమికులకు తీరని లోటుని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పేర్కొన్నారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారని,ఇంటి పేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారన్నారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయన, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకమన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరం.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.

## సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– మండలంలో బేతాళపాడు గ్రామ పంచాయతీ చెందిన సన్న బియ్యం లబ్దిదారుడు భూక్య మహేష్ నివాసంలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ భోజనం చేశారు. సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని మహేష్, మండల నాయకులతో కలిసి కూర్చొని ఎమ్మెల్యే ఆహార పదార్థాలను తిన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మదుసూధన్ రావు, తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, మండల మహిళా అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక, మండల ఉపాధ్యక్షులు లచ్చు నాయక్, అనగంటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు సౌకర్యం కల్పించాలి



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– సివిస్సీ బస్తీ శివారు దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసె వాసులకు సింగరేణి ద్వారా త్రాగు నీరు సరఫరా చేయాలని, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నాడు స్థానిక సింగరేణి జీ ఎం ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జీ ఎం కృష్ణయ్య కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వాటి నాయకులు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు, వజ్జ సురేష్, వీరభద్రం, వీరస్వామి, సంతోష, కోటమ్మ, నీలారాణి హబీబున్నిసా జ్యోతి భవాని రసూల్ బీ విజయ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వన ప్రేమికుడు రామయ్య మరణం బాధాకరం

### సంతాపం తెలిపిన జిల్లా కాంగ్రెస్ నేత వాసు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – ప్రకృతి ప్రేమికుడు,హరిత స్వాప్నికుడు,పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య అకాల మరణం బాధాకరమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత దొండపాటి శ్రీనివాసరావు(వాసు) ఒక ప్రకటనలో తెలిపారు.వనజీవి రామయ్య ప్రకృతిని ప్రేమిస్తూ వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి మొక్కలను బిడ్డలవలే పెంచారని పేర్కొన్నారు.ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు రామయ్య ప్రాణం పోసారని,పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయన,ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని ఉధృతంగా నిర్వహించారని తెలిపారు.వనజీవి రామయ్య జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని,అంతటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు.వనజీవి రామయ్య భౌతికంగా మనకు దూరమైనా ఆయన చేసిన సేవ ఎప్పటికీ మనతోనే ఉంటుందని,రామయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు శ్రీనివాసరావు (వాసు) ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మోడీ.. షా.. లు కలిస్తే మోసాలు

-పేద ప్రజలను లూటీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.
-పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి.
-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మ దగ్ధం, అడ్డుకున్న పోలీసులు



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మోడీ షాలు కలిసి పేద ప్రజలను మోసం చేయటమే పనిగా పెట్టుకున్నారని వారిద్దరూ కలిసి దేశ వనరులను కార్పొరేటర్లకు కట్టబెడుతూ వారికే రాయితీలు కల్పించడం దారుణమని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు విమర్శించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు కేంద్ర ప్రభుత్వంవంటగ్యాస్ పెట్రోలు డీజిల్ పెంచిన ధరలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం గ్యాస్ సిలిండర్ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా దానిని పోలీసులు అడ్డుకోవడం దారుణమని విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ రేట్లు తగ్గించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం దారుణమని దాన్ని తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఉజ్వల పథకం లబ్ధిదారులు సాధారణ వినియోగదారుల తోపాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని ఆందోళన వ్యక్త పరిచారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరను ఉపసమరించుకోవాలని కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.నిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అన్ని రకాల సరుకుల వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెంచుతూ పోతున్నారని అన్నారు. 2014 బిజెపి అధికారంలోకి రాకముందు గ్యాస్ సిలిండర్ ధర 380 రూపాయలు ఉండేదని ఇప్పుడది వెయ్యి రూపాయలకి పెంచడం దారుణమన్నారు. అంతర్జాతీయంగా ముడి చమురు బ్యారెల్ ధర తగ్గుతుంటే మనదేశంలో మాత్రం రేట్లు పెంచడం దుర్మార్గమని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని ప్రజాస్వామ్యంగా శాంతియుతంగా చేస్తున్న నిరసనను పోలీసులు అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,మండల కమిటీ సభ్యులు దూదిగం బసవయ్య, నల్లబోతు హనుమంతరావు, సగ్గుర్తి సంజీవరావు, నాగులవంచ వెంకట రామయ్య, ఆం గోతు వెంకటేశ్వర్లు, రామాల మోక్షానందం, షేక్ మస్తాన్, సుబ్బారెడ్డి, గౌర్రాజు రాములు తాళ్లూరు వెంకటనారాయణ, పుల్లారావుతదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య మృతి

- మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): దార్శనికుడు, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితమిచ్చిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వనజీవి రామయ్య 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదంతో కోట్లాది మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో వెలకట్టలేని సేవలు అందించారన్నారు. ఆయన హరితయాత్ర దశాబ్దాల కాలంగా కొనసాగిందన్నారు. ఆయన మృతితో పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు అని నామ పేర్కొన్నారు. వనజీవి రామయ్య సేవలు చరిత్ర లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా చేసిన పలు సేవ కార్యక్రమాల్లో వారు పాలు పంచుకున్నారని, నాడు వారు చేసి సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. వనజీవి రామయ్య తన జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేసి, యావత్తు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సిపిఐ అధ్వర్యంలో వక్స్ బోర్డు బిల్లు రద్దు చేయలి అని నిరసన



వైరాసూర్యమేజర్ న్యూస్:: వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లు సకల కు వ్యతిరేకంగా రద్దు చేయాలని సిపిఐ అద్వర్యం లో చేపట్టిన నిరసన కార్యక్రమాంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శి యర్రబాబు, మండల కార్యదర్శి యమాల గోపాలరావు తో కలిసి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం తూట్ల పొడుస్తూ భారతదేశ లౌకిక వాదాన్ని దెబ్బతీస్తుందని ,వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ వెంటనే విరమిచ్చుకోవాలని ,ఈ చట్టం వల్ల ఎంతోమంది పేద ముస్లింలకు అన్యాయం జరుగుతుంది అన్నారు ,నరేంద్ర మోడీ ప్రభుత్వం కులమత రాజకీయాలను చేస్తుందని అన్నారు ,ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ బిల్లును రద్దు చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు ,మోటా కొండ, రామకృష్ణ ,ఎస్కే షరీఫ్ ,మధు ఆళ్ల రాంబాబు, బందారుపల్లి ముత్తయ్య ,ముస్లిం సోదరులు ఎస్ కే సొంద్ , ఉద్దండు, కౌసర్ ,షరీఫ్, అఫ్జల్, రైహిన్ ఫిరోజ్ రహీం అక్రమ్ , తదితరులు పాల్గొన్నారు

## వైరా రింగ్ రోడ్డు వద్ద రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి: సిపిఐ



వైరాసూర్యమేజర్ న్యూస్::- వైరా రింగ్ రోడ్డు వద్ద ప్రమాదకరంగా ఉన్న రోడ్డుపై గుంటలకు మరమ్మతులు చేపట్టాలంటే శనివారం రింగ్ రోడ్డు వద్ద సిపిఐ నిరసన తెలిపింది. సిపిఐ నాయకులు గుంటల వద్దకు వెళ్లి జెండాలు పట్టుకొని ఇలా గుంటలు ఉంటే ప్రయాణం చేసేది ఎలా అంటూ అధికారులు ప్రశ్నించారు. సందర్భంగా సిపిఐ నాయకులు యర్రబాబు యమల గోపాలరావు మాట్లాడుతూ అధికారులు వెంటనే గుంటలను మరమ్మతులు చేపట్టాలి లేకపోతే ప్రమాదాలు జరిగే విధంగా గుంటలు ఉన్నాయని, ఎలాంటి ప్రమాదం జరిగిన పెద్ద ఎత్తున నష్టం జరిగిద్దని వారు అన్నారు. ఇంత పెద్ద గుంటలు రోడ్డుపై ఏర్పడితే అధికారులకు కనిపించడం లేద అని ప్రశ్నించారు. ప్రజలు ఈ గుంటల్లో వాహనాలు నడపాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇటీవల జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో పలువురు కి స్వల్ప గాయాలు అయిన సంఘటన కూడా వారు గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు ,గారపాటి అశోక్ ,కొండ ,షరీఫ్ ,ఆళ్ల రాంబాబు, మధు, బందారిపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే మధిరలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం

-బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు



మధిర సూర్య మేజర్ న్యూస్ పట్టణ ప్రజలు వన్ టౌన్ నుండి టూ టౌన్ వరకు రాకపోకలు సాగించుటకు ఇబ్బంది లేకుండా త్వరలో రైల్వే గేట్ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యు బి) నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు దీనికి సంబంధించిన డిపిఆర్ త్వరలోనే పూర్తవుతుందని బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలు తెలియజేశారు. ఆర్ యు బి నిర్మాణానికి ఉన్న టెక్నికల్ సమస్యలు తొలగిపోగానే రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ఆర్ యు బి నిర్మాణం జరుగుతుందని ఈ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.అండర్ బ్రిడ్జి నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ మధిర శాఖ కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.

## గుర్తు తెలియని మహిళా మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఇటీవల ఏన్కూర్ పోలీస్ పరిధిలో రాయగూడెం వద్ద సాగర్ కాలవలో గుర్తుతెలియని మహిళా మృతదేహం కుళ్ళిపోయిన గుర్తుపట్ట లేనంత స్థితిలో లభ్యం కాగా పోలీసులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరిచినారు. ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున గుర్తు తెలియని అనాథ మృత దేహంగా భావించిన పోలీసులు అంత్యక్రియలు చేయుటకు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా మార్చురి వద్దకు చేరుకున్న అన్నం ఫౌండేషన్ పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పూలతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారి.ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి వంశీ మరణం బాధాకరం

- నివాళులు అర్పించిన గౌడ సంఘ సభ్యులు.



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించిన విద్యార్థి సడియం వంశీ చిత్రపటానికి గౌడ సంఘం సభ్యులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగావంగా చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో మంది దాతలు విరాళాలు ఇచ్చి విద్యార్థి క్షేమంగా ఇంటికి రావాలని భగవంతుని ప్రార్థించారని అయినా మృత్యువు నుంచి కాపాడలేకపోయినందుకు చింతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగా ఉదయ్ కుమార్, చలమాల విఠల్, జె .పుల్లయ్య ,కాటినేని శ్రీను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ, వివి రామారావు, వి.సొమ్లా నాయక్, ఏ. సైదారావు, బి రామారావు, అత్తయ్య, వి కృష్ణా నాయక్, వాసం వెంకటేశ్వరరావు, జి. వీరస్వామి, ఎం. వెంకటేశ్వర్లు, బండి రాము, పి. శ్రీనివాస్, సిహెచ్ భాస్కర రావు, తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు స్వర్గీయ నంబూరు మధుకు అశ్రునివాళి



వైరాసూర్యమేజర్ న్యూస్::- వైరాలో జరిగిన కీర్తిశేషులు స్వర్గీయ నంబూరు మధుసూదన్ రావు సంవత్సరీకాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలతో నివాళు లర్పించిన అనంతరం వారి శ్రీమతికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా గవర్నర్ (ఎలెక్ట్ )మదన్మోహన్ రేపా వి డి జి -1 కె.వి.ప్రసాద్, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్ రావు పి డి జి ఎస్ డాక్టర్ కాప మురళీకృష్ణ, డాక్టర్ యానాల మోహన్ రెడ్డి ,జీఎస్టి కోఆర్డినేటర్ యు శ్యాంబాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు కోశాధికారి మరికంటి రాంగోపాల్ పాటుగా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు విజయ రాణి, కుమార్తెలు శైలజ ,సంధ్య అల్లుళ్లు భరత్, గౌతమ్ సోదరులు నంబూరు శ్రీనివాసరావు మనవళ్లు మనవరాలు తదితరులు పాల్గొన్నారు.

## జింకలతాండ వేర్ హౌస్ గోదాం సముదాయంలో 2.5 కోట్లతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**-రఘునాథపాలెం మండలంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



2.5 కోట్లతో వేర్ హౌస్ గోదాం సముదాయం లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. జింకలతండ గ్రామంలో 20 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సముదాయంలో 2 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు కోటి 50 లక్షలతో జింకల తండ రోడ్డు నుండి పోలీస్ ఫైరింగ్ రేంజ్ వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మండలంలో ఉన్న భూముల వివరాలు అందించాలని అన్నారు. 2.5 కోట్లతో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని, అదే విధంగా రెడ్కో తో చర్చించి గోదాం పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. మండల హెడ్ క్వార్టర్ లో గోదాములకు మరింత డిమాండ్ వస్తుందని, సమీపంలో మరింత సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేయాలని అన్నారు. అనంతరం మంత్రి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాం సముదాయ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రఘునాథపాలెం తహసీల్దార్ విల్సన్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటాలి.....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**-వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటి సంరక్షించాలని, ఇదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం గ్రామంలో స్వర్గస్తులైన పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడిగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించారని, ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించిందని, జీవితంలో చివరి క్షణం వరకు మొక్కలు నాటారని మంత్రి తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య వృక్షో రక్షతి రక్షితః అంటూ జీవితాంతం మొక్కల పెంపకంతో గడిపారని, మొక్కలు పెంచితే మానవ సమాజానికి మంచిదనీ, పచ్చదనం ఉంటేనే మనుషులు బతుకుతారు అనీ నమ్మే రామయ్య, చదువు లేకపోయినా, చిన్న కుటుంబం ఐనా మొక్కలు పెంచడం కోసం జీవితాన్ని అర్పించారని మంత్రి తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వనజీవి రామయ్యకు ఏది అవసరమైతే ఆ సహాయం అందించడం జరిగిందని అన్నారు. సామాన్యులు మంచి పని సంకల్పం చేసుకొని చేస్తే ఏ స్థాయికి వెళ్తారో చెప్పేందుకు వనజీవి రామయ్య ఉదాహరణ అని అన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా ఆయన గుర్తుగా తలా ఒక మొక్క నాటి సంరక్షించాలని, అప్పుడు రామయ్య ఆత్మ శాంతిస్తుందని మంత్రి పేర్కొన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తి మనమందరం కొనసాగించాలని, ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు ఐనా ప్రతి ఒక్కరూ పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు.

వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, నగర కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి వంశీ అంతిమయాత్రలో పాల్గొన్న డాక్టర్ మట్ట

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి సడియం వంశి అంత్రమయాత్రలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ పాల్గొన్నారు. బాలుడి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మృతుడి కుటుంబానికి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. రూ. 10 వేలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అన్ని విధాలుగా వంశీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు.



## దొరన్న కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**-ఖమ్మం ప్రకాష్ నగర్ లో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం**

**-దొరన్న కాలనీలో పెండింగ్ రోడ్డు పనులకు కోటి రూపాయలు మంజూరు**

**-ఖమ్మం నగరంలో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం, దొరన్న కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

దొరన్న కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం నగరంలో పర్యటించారు. ముందుగా ప్రకాష్ నగర్ లో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన తదుపరి ఖమ్మం నగర 58వ డివిజన్ దొరన్న కాలనీ లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దొరన్న కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, దొరన్న కాలనీలో కావలసిన మేరకు పెండింగ్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మొదటి విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని పేదలకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. దొరన్న కాలనీలో ప్రజలకు అవసరమైన అన్ని పనుల, వసతులను ప్రజా ప్రభుత్వంలో పూర్తి చేసుకుంటామని అన్నారు. పేదల కోసం ప్రతిపాదించిన ప్రతి పని పూర్తయ్యేందుకు ఎంపీతో కలిసి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, గత 16 నెలలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సి.ఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదలకు రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ దొరన్న కాలనీలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మంత్రి రోడ్డు నిర్మాణ పనులు, డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం నలుమూలల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం,



వెలుగుమట్ల అర్బన్ పార్క్, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి చేపట్టారని మేయరు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, 58వ డివిజన్ కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీ ఉల్లా, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# టీ యుసిఐ జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయండి:

## – టీ యు సి ఐ సత్తుపల్లి ఏరియా కార్యదర్శి అమర్లపూడి శరత్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 25 వేల రూపాయలు ఇవ్వాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యవసాయ మార్కెట్ చట్టాలను వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ ఆపాలని, కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సీ ఐ) ఖమ్మం జిల్లా ప్రధమ మహాసభ నేడు వైరాల నిర్వహించడం జరుగుతుందనీ సత్తుపల్లిఏరియా కార్యదర్శ ఆమర్లపూడి శరత్ తెలిపారు. స్థానిక నీలం రామచంద్రపురం లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మహాసభకు జిల్లాలో ఎన్నుకోబడ్డ 350 మంది ప్రతినిధులతో జరుగుతుందని ఈ మహాసభ లను ప్రారంభ ఉపన్యాసులుగా టియుసిఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సూర్య గారు ప్రారంభిస్తారు ముఖ్య వక్తగా టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మగారు మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకేనపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు కావున ప్రతినిధులు సమయం పాటించి వైరా జరుగు కార్మిక ప్రదర్శనను ప్రతినిధులు మహాసభను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది . హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , మున్సిపాలిటీ కార్మికులకు జీతాలు సరైన సమయనికి ఇవ్వాలని రోజురోజుకు నిత్యావసర వస్తు ధరలు పెరుగుతున్న ధరలు కనుగొనంగా వేతనాలు కూడా పెంచాలని మరియు వారి సమస్యలు పరిష్కరించాలని మాట్లాడినారు.వైరా పట్టణంలో జరుగు టియుసిఐ ప్రథమ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కార్మికులను కోరారు.

---

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ పండుగను విజయవంతం చేయండి

## –సత్తుపల్లి మున్సిపాలిటీ, సత్తుపల్లి మండలం, బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు పిలుపునిచ్చిన సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ యందు సత్తుపల్లి మున్సిపాలిటీ, మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. ముందుగా ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, సమావేశానికి వచ్చిన నాయకులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది . తదనంతరం సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాబోతున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సండ్ర పిలుపునిచ్చారు. 27 న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని,ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు..పార్టీ రజోతోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలో ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఇన్ని రోజుల్లో అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిలు నాకించే విదంగా వారి పాలన ఉందని,ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం తప్ప కొనుగోళ్లు లేవని సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం వారి ఖజానా లో వేసుకుని వాడుతు న్నారని,మనం అధికారంలో ఉన్నప్పుడు మన నిధులు మన ప్రాంతానికే ఉపయోగి ంచేవాళ్ళమని తెలిపారు. గ్రామ పంచా యతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని, మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి అని పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేదని, హెచ్ సి యు లో పర్యావరణం ప్రమాదం లో పడిందని తెలిపారు.కళ్యాణ లక్ష్మి పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళంమని,ఇప్పుడు కళ్యాణ లక్ష్మీ లేదు,షాది ముబారక్ లేదని అధికారంలోకి రావడం కోసం దళితులకు,రైతులకు మాయమాటలు చెప్పిరని, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదని,పారిశుధ్యం మీద శ్రద్ధ లేదని కేసీఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని,రైతు బంధు లేదు.

రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని,ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని ప్రజలు,రైతులు రైతు కూలీల ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ కేటీఆర్ మాత్రమే అని తెలిపారు. తదనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ,మండల ముఖ్య నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయసు కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

## – ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



రైతు శ్రేయస్సు కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలంలో శనివారం ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ లు పెనుబల్లి మండలంలో పర్యటించారు. మండలంలోని బయన్నగూడెం, మండాలపాడు, పాతకారాయి గూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అదేవిధంగా ఏఐసిసి పిలుపుమేరకు ఏరుగట్ల, నాయకులు గూడెం, బయ్యనగూడెం గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లు పాల్గొన్నారు. మండల, స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులతో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేపట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని ఆమె ప్రజలకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు తెలియ చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, షేక్ కరిముల్లా, కావిటి శ్రీను, దొంతు మాధవరావు, పసుమర్తి విశ్వనాథ్, వంకాయలపాటి పవన్, మేకతొట్టి కాంతయ్య,మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, పోతురాజు కిషోర్, గాయం రమేష్, ఆదినారాయణ, కర్రి కమలాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



మనస్థాపనతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం బయన్న గూడెం గ్రామానికి చెందిన దొంతు నరసింహా రావు(38) శుక్రవారం రాత్రి తన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. మృతుడు ఎలక్ట్రిషన్ పనులు చేస్తుం టాడు.భార్య సంవత్సరం పాప ఉన్నారు. స్థానికులు, కుటుంబ సభ్యుల సమాచారంతో వీఎం బంజర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై వెంకటేష్ దర్యాప్తు చేపట్టారు.

# మధిర రైల్వే గేటు వద్ద మూడు అడుగుల కాలిబాట సాధించిన అఖిలపక్షం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





మధిర లో రైల్వే మూడవ లైన్ ఆధునీకరణలో భాగంగా శనివారం రైల్వే గేటు వద్ద గోడ నిర్మాణమును అఖిలపక్ష నాయకులు అడ్డుకొని ధర్నా నిర్వహించారు. గతములో మధిర ను రెండుగా విభజించే రైల్వే గేటు పై ప్రజలకు రాకపోకలకు వీలు ఉండేది. మూడో లైన్ పునరుద్ధరణ లో భాగంగా రైల్వే గేటు సమీపంలో ప్రజల రాకపోకలను నిలిపివేస్తూ గోడ నిర్మించాలనే రైల్వే అధికారుల ఆలోచనలకు భిన్నంగా అఖిలపక్షం (సిపిఐ సిపిఎం కాంగ్రెస్ బిఆర్ఎస్ తెలుగుదేశం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అఖిలపక్ష ధర్నాకు స్పందించిన రైల్వే అధికారులు రైల్వే గేటు వద్ద ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి మూడు అడుగుల కాలిబాట ఏర్పాటు చేయుటకు అంగీకరించినట్లు మధిర రైల్వే జె.ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. ప్రజల అవసరాలను గమనించి మూడు అడుగుల కాలినడక కు అవకాశం కల్పించిన రైల్వే అధికారులకు అఖిలపక్ష నాయకులు కృతజ్ఞతలు తెలిపారు..

# నంబూరు మధుకు ఘన నివాళులు

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**



వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు నంబూరి మధుసూదన రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగృహంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురలీకృష్ణ మాట్లాడుతూ లయనిజంలో ఎన్నో సేవలు అందించి చిరకాలం సేవలందించిన నంబూరు మధు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని అన్నారు ఆయన స్ఫూర్తితో లయన్స్ నాయకులు అనేక సేవలు అందించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాం బాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు సీత డాక్టర్ పెరుమల కృష్ణమూర్తి లయన్స్ సభ్యులు సూతకాని జైపాల్ చింత నిప్పు వెంకటయ్య మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ ఏపూరి రాజారావు కన్యదారి హనుమాయమ్మ కుతుంబాక ఇంద్రాణి గజ్జల కృష్ణమూర్తి బండారుపల్లి భాస్కరరావు నంబూరు నారాయణరావు పులి కృష్ణర్జునరావు కట్టా కృష్ణార్జున రావు బండారుపల్లి రవి ఏడు నూతల బుచ్చి రామారావు షేక్ లాల్ అహ్మద్ పోలా శ్రీనివాసరావు చెరుకూరు శ్రీనివాసరావు గద్వాల రవి మిట్టపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# గ్రామాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పై విస్తృత ప్రచారం చెయ్యాలి

**-గాంధీజిని,అంబేద్కర్,రాజ్యాంగాన్ని బిజెపి అవమానిస్తుంది**

**-దేశంలో మోడీ,అమిత్ షా ల ఎజెండా నడుస్తుంది**

**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**-రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేసిన నాయకులు**







**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమ ప్రచారం నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశంలో బిజెపి హిందూ మతాన్ని అడ్డుపెట్టుకుని మతతత్వ హింసను ప్రేరేపిస్తుందన్నారు. హోంమంత్రి అమిత్ షా చట్టపసభల్లో మహాత్మా గాంధీని,రాజ్యాంగ రూపకర్త బిఆర్ అంబేద్కర్ ను,యావత్ భారతదేశ ప్రజలకు దిక్సూచిగా నిలిచిన రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాక్షసానందం పొందుతున్నారని పేర్కొన్నారు. జాతిపితపై రాజ్యాంగ రూపకర్త పై అణుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపలు చెప్పకుండా మొండిగా వ్యవహరించడం బిజెపి తీరుకు అద్దం పడుతుందన్నారు.

హిందువులకు బిజెపి పార్టీతో ఒరిగిందేమి లేదని, ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న దేశ ప్రజల మధ్య కుల మతాల చిచ్చు రాజేసి పబ్బం గడుపుకుం టుందన్నారు.రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారని,ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామ గ్రామాల ప్రజలకు రాజ్యాంగం విశిష్టతను తెలిపేందుకు అవకాశం ఉంటుందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం సాధించే క్రమంలో ఎందరో మహానీయులు ప్రాణత్యాగం చేశారని, స్వాతంత్రోద్యమంలో బిజెపి పాత్ర లేదని స్పష్టం చేశారు.బిజెపి ముఖ్య నాయకులను గుర్తుచేసుకోలేని దౌర్భాగ్య స్థితిలో పార్టీ ఉందన్నారు. ప్రధాని మోడీ,కేంద్ర హోం మంత్రి అమిత్ షా లు అంబానీ,అధానీ లకు మేలు చేసేందుకే సొంత ఎజెండాను రూపొందిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం లేకున్నా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తోందన్నారు. దేశం కోసం కాంగ్రెస్ పార్టీ పెద్దలు ప్రాణత్యాగాలు చేశారని, దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయు వులను అందించిన రాజ్యాంగం,రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ పట్ల బిజెపి నాయకులు తీరు జుగుప్స కలిగించే విధంగా ఉందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రజా సంక్షేమాన్ని గుర్తించిన నాటి కాంగ్రెస్ ప్రధానులు,ముఖ్యమంత్రు లు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తప్ప బిజెపి కొత్తగా చేసిందేమీ లేదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటిస్తే నష్టపోతామని తెలిసి కూడా సోనియా గాంధీ ధైర్యంతో ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారని ,పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు టిఆర్ఎస్ కుటుంబ పాలనకు గురైందన్నారు.కెసిఆర్ కుటుంబ నియంత్రత్వ పోకడలకు విసుగెత్తిన రాష్ట్ర ప్రజలు అధికారం నుంచి తొలగించారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రజా పాలన నిర్వహిస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహోపేత నిర్ణయాలతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు.16 నెలల కాంగ్రెస్ ప్రజా పాలనలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మారుమూల పల్లెలోని ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉచితంగా సన్న బియ్యాన్ని ప్రతి కుటుంబానికి ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచిం చారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన మండల నాయకులతో రాజ్యా ంగ పరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వేల్పుల నరసింహారావు, నున్న రంగారావు, జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు( వాసు), రొకటి సురేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల మహిళా అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక, యువ జన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల హరీష్, మండల ఉపాధ్యక్షులు లచ్చు నాయక్,కొణిజర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణ,ఓబిసి సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ వైరా ఇంచార్జ్ అంజయ్య, మాజీ ఎంపీపీ లాలూ నాయక్, లేళ్ల గోపాలరెడ్డి, మిరియాల కిరణ్ కుమార్, బోడా భాస్కర్, లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 27న చలో ఎలకతుర్తి

**-బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి**

**- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, దిండిగల రాజేందర్**





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ జిల్లా, ఎలుకతుర్తి లో జరిగే మహా బహిరంగ సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసగించి, అమలు చేయకుండా గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలని వారన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి పథకం ద్వార వధువుకు తులం బంగారం, ప్రతి మహిళకు రూ.2500 ల ఆర్థిక సహాయం లాంటి అనేక వాగ్దానాలు చేసి నోరు మెదపకుండా కూర్చున్నారని వారు దుయ్యపట్టారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, రాష్ట్ర ప్రజలందరూ మళ్లీ కెసిఆర్ పాలనే కోరుకుంటున్నారని వారు అన్నారు. ప్రశ్నించిన ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని, మళ్లీ రాష్ట్రంలో రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని, అప్పుడు వారికి సరియైన బుద్ధి చెప్పక తప్పదని వార న్నారు. అప్పటివరకు ప్రతి కార్యకర్త ఓపిక పట్టి ప్రజలకు జరుగుతున్న అన్యా యాలను లేవనెత్తాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దేవిలాల్ నాయక్, సిలువేరు సత్యనారాయణ, తెలంగాణ, మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్ ,బొగ్గు గని కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఎస్ రంగనాథ్, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎండి జాఫర్ హుస్సేన్, అజ్మీర బావ్ సింగ్, రేణుక,పట్టణ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, ఎండి జబ్బర్, నబి, సర్దార్, ప్రమోద్ కుమార్, ఘాజి,మహిళా సంఘ నాయకురాలు నెమలి ధనలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీను, కటకం పద్మావతి, ఎలమందల వీణ, తోట లలితా శారద, సామల మాధవి, సిలువేరి అనిత, కడకంచి పద్మ ,సంద బిందు, చీమల సుజాత, తార తదితరులు పాల్గొన్నారు.

# పేషంట్ల విషయంలో అశ్రద్ధ చేయవద్దు - ఎమ్మెల్యే మట్ట

**- హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా .**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో శనివారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ లో సత్తుపల్లి నియోజకవర్గం ఏం ఎల్ ఏ, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. సత్తుపల్లి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ తో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలు మరియు పలు సమస్యలు గురించి డెవలప్మెంట్ కమిటీ తో చర్చించినారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ముట్టా రాగమయి దయానంద్ ప్రభుత్వ ఆసుపత్రి ని పరిశీలించి ఆసుపత్రి పరిశుభ్రత, డాక్టర్స్ ,సిబ్బంది వివరాలు , ఇన్ పెషేంట్స్ ఔట్ పేషంట్స్ వివరాలు తెలుసుకొని రికార్డ్స్ పరిశీలించి, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఇన్ పెషేంట్ లకు అందించే భోజనం ను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరడెంట్ కేవీల్, ఆసుపత్రి డాక్టర్స్, మెడికల్ ఆఫీసర్,సత్తుపల్లి ఆసుపత్రి సొసైటీ డెవలప్మెంట్ కమిటీ మోరీశెట్టి సాంబశివరావు, ఏం డి ఫయాజ్ అలీ, ఈనపనూరి కుమారి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణారావు, కమల్ పాషా, సామెలు, మానుకోట ప్రసాద్ మరియు సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

# సాంప్రదాయ వైద్యులు వీరభద్రాచారికి అరుదైన గౌరవం

## – సాంప్రదాయ పారంపర్య వైద్యానికి అంతర్జాతీయ సదస్సులో దక్కిన అవార్డు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరానికి చెందిన రామడుగు వీరభద్రాచారి కి అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 9, 10, 11 తేదీలలో తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో సాంప్రదాయ ఔషధ ఆధునిక పరిజ్ఞాన సహజ ఆరోగ్య రక్షణ సమగ్రత సమ్మేళనము అంతర్జాతీయ సదస్సు బోటనీ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సులో దేశ విదేశాలకు చెందిన అతిధులు, శాస్త్రవేత్తలు, పలు రాష్ట్రాలు లకు చెందిన ప్రతినిధులు సాంప్రదాయ వైద్యులు, ప్రొఫెసర్లు, పారంపర్య వైద్య మహా సంఘం సభ్యులు పాల్గొన్నారు. 46 సంవత్సరాల వయసు కలిగిన ఓ మహిళా పేషెంట్ కు గత నాలుగు సంవత్సరాలుగా ముక్కునుండి నిరంతరాయంగా ద్రవం కారుతోంది. ఎన్నో ఆసుపత్రులు తిరిగి వైద్యం చేయించుకున్నారు,మూడు సర్జరీలు చేయబడినా ఏ మాత్రం ఉపశమనం లభించలేదు.ఖమ్మం నగరానికి చెందిన సాంప్రదాయ వైద్యులు రామడుగు వీరభద్రాచారి పారంపర్యగానూ,గురు పరంపరగానూ గత నలభై సంవత్సరాల నుండి సాంప్రదాయ వైద్యాను భంవం తో ఈ వ్యాధికి పదిరోజుల్లో తొంభై శాతం,ముప్పై రోజుల్లో నూరు శాతం ఉపశమనం కల్పించారు. ఈ అద్భుత వైద్యానికి గుర్తింపుగాను శ్రీ వేంటేశ్వరా విశ్వ విద్యాలయం,తిరుపతిలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో సంప్రదాయ వైద్యానికి ఓవరాల్ అవార్డును అందజేశారు.ఈ అవార్డును ముఖ్య అతిథి ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్.అప్పారావు , గౌరవ అతిధి యూనివర్సిటీ రిజిస్టర్ ఎం భూపతి నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జే



కామాక్షమ్మ, బోటనీ డిపార్ట్మెంట్ ఎస్ వి యు , కన్వీనర్లు ప్రొఫెసర్ ఎం నాగలక్ష్మి దేవమ్మ, డాక్టర్ కామేశ్వర బద్రి, యు ఎస్ ఏ డాక్టర్ ఎం ఎం కేశవులు చేతుల మీదుగా రామడుగు వీరభద్ర చారి అవార్డును స్వీకరించారు. వీరభద్ర చారిని దేశ విదేశాలకు చెందిన అతిధులు, శాస్త్రవేత్తలు, ప్రశంసించి శాలువా మెమొంటో తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ఆహ్వానితులు డాక్టర్ శ్రీనివాసరావు, ఫారంపర్య వైద్య మహా సంఘం ఏపీ అధ్యక్షులు వైద్య ఎం వేణుగోపాల్ రెడ్డి, సాంప్రదాయ ఎముకల నిపుణులు పుత్తూర్, వైద్య ఎస్ చంద్రశేఖర రాజు, వారంపర్య వైద్య మహా సంఘం తెలంగాణ అధ్యక్షులు వైద్య యత్రి మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు పని కల్పించాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం పనులు కూలీలకు సరిపడా కల్పించాలని ఉపాధి హమీ పథకం కూలీల సంఘం జిల్లా నాయకులు పాకనాటి గోపిరెడ్డి డిమాండ్ చేశారు. మండలం లోని అనంతనగర్ లో ఉపాధి హమీ పనుల వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఉపాధి పనులు సరిపడా కల్పించకపోవటం వలన చాలా వందలాది కూలీలు ఇంటి వద్దనే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే కూలీలు మళ్లీ వలస బాట పట్టకతప్పదని అన్నారు.ప్రతీ కూలీలకు కనీసం వంద రోజులైనా పని కల్పించాలని కోరారు. కేంద్రం ఉపాధి హమీ పథకం పట్ల నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.పనులు ఎంపిక లో కొర్రీలు పెట్టి కూలీలకు అన్యాయం చేస్తున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. అదే విధంగా మండే ఎండలో పళ్ళు చేస్తున్నప్పటికీ గత రెండు నెలల నుంచి కూలీల వేతనాలు రావడం లేదన్నారు.వెంటనే కూలీల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం కూలీలు పాకనాటి సీతారామరెడ్డి,చింతమళ్ళ యశోద,అనం వెంకటరెడ్డి, కర్ల బాలస్వామి,సుశీల, రాయి జయమ్మ,చింతమళ్ళ వెంకటరమణ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్యకు ఘన నివాళులర్పించిన టీజీవో ఖమ్మం జిల్లాశాఖ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



వనజీవి రామయ్య అకస్మిక మృతి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి ,అదే విధంగా భారతవనికే తీవ్రనీ లోటు అని రామయ్య ఒక సంఘజీవిగా ఈ అవనిలో తనకంటూ ఒక స్థాయిని ఏర్పాటు చేసుకొని తనకు నచ్చిన పని, మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకొని కోటి మొక్కలను నాటి మన దేశపు అత్యున్నత పురస్కారలలో ఒకటైన పద్మశ్రీ అవార్డు పొందిన వనజీవి రామయ్య ఇక లేరు అనే వార్త తెలియగానే , టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి వారి గృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో ఘన నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా వనజీవి రామయ్య భార్య, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది.

# నేలకొండపల్లి తహశీల్దార్ మానిక్ రావు పై బదిలీ వేటు

## -ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో రిపోర్టు చేయాలని ఆదేశాలు

## -నూతన తహశీల్దార్ గా వెంకటేశ్వర్లు నియామకం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థానిక తహశీల్దార్ జె.మానిక్ రావ్ పై బదిలీ వేటు పడింది.సెప్టెంబర్ 6 న నేలకొండపల్లి తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. అదిలాబాద్ జిల్లా నుంచి బదిలీలలో భాగంగా నేలకొండపల్లి తహశీల్దార్ గా వచ్చారు. కాగా వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే తనను అదిలాబాద్ జిల్లా కు బదిలీ చేయాలని కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నారు. కానీ శనివారం తనను నేలకొండపల్లి తహశీల్దార్ పోస్టింగ్ నుంచి బదిలీ చేస్తూ కలెక్టర్ కార్యాలయంకు అటాచ్ చేశారు.కలెక్టర్ కార్యాలయం లో ధరణి విభాగంలో సూపరిండెంట్ గా పని చేస్తున్న వి.వెంకటేశ్వర్లును నేలకొండపల్లి తహశీల్దార్ గా పోస్టింగ్ ఇస్తూ జిల్లా అదనపు కలెక్టర్ (రేవిన్యూ) పి.శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు.కాగా ఏడు నెలల కాలంలోనే ఆక్షసిక బదీలీ చేయటంతో చర్చంశనీయంగా మారింది.

# రాజీవ్ యువవికాస్‌కి దరఖాస్తు చేసుకోండి

## -గడువు సమీపిస్తుంది...

## -మండల అభివృద్ధి అధికారి ఆర్ రమాదేవి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల అభ్యున్నతి కోసం అందిస్తున్న ఆర్థిక చేయూత పథకం రాజీవ్ యువ వికాస్ కు గడువు సమీపిస్తుందని నిరుద్యోగులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోగలరని మండల అభివృద్ధి అధికారి ఆర్ రమాదేవి అన్నారు. శనివారం ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఇంకా మిగిలిన దరఖాస్తులను స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రజా పాలన కేంద్రం నందు ఈనెల 14వ తేదీ వరకు స్వీకరించబడునున్నట్లు ఆమె పేర్కొన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఆర్థికంగా వెనుకబాటు తనంతో కుటుంబ జీవనం సాగించడం కష్టమని భావించిన ప్రజా ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీ అందించే దిశగా నిరుద్యోగ యువకుల కోసం ఈ పథకాన్ని అందించినట్లు తెలిపారు. దరఖాస్తు ఫారం ను స్వయంగా పూర్తి చేసి ఆన్లైన్ చేసిన తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో నేరుగా లబ్ధిదారుల వచ్చి అందించాలని కోరారు. ఎంపిక ప్రక్రియ ఏ విధంగా ఉండబోతుంది అనే విషయాన్ని త్వరలో ప్రభుత్వ గైడ్లైన్స్ అనుసరించి వివరిస్తామని తెలిపారు. ఇంకా ఏమైనా దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు....

# వనజీవి రామయ్య మృతి పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు



## -మండల కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్

**బోనకల్, సూర్య మేజర్ న్యూస్ ):**

పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పర్యావరణ ఉద్యమానికి తీరనిలోటు అని మండల కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ అన్నారు. శనివారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఒక వ్యక్తిగా ఉండి... పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన రామయ్య కృషి స్ఫూర్తి దాయకమని కొనియాడారు. నేటి తరానికి రామయ్య ఆదర్శప్రాయుడని అభివర్ణించారు. ఆయన మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వనజీవి రామయ్య ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని బీపీ నాయక్ పేర్కొన్నారు. ప్రభుత్వం వనజీవి రామయ్య జన్మదినాన్ని తెలంగాణ గ్రీన్ డే గా ప్రకటించాలని, రామయ్య స్ఫూర్తితో ప్రతి ఏటా విద్యార్థులతో, యువతతో మొక్కల నాటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని, ఆయన కుటుంబానికి ప్రోత్సాహకరాన్ని అందించాలని ప్రభుత్వానికి సూచించారు.

# వనజీవి రామయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం

## –చేసిన బి.జే.పి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ప్రకృతి ప్రేమికుడు,తన తుది శ్వాస వరకు పుడిమి పచ్చదనం కోసం పరితపించిన పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం పట్ల బి.జే.పి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . ప్రకృతిని గురువుగా భావించి తన యావత్ జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేశారని ప్రతి రోజు విత్తనాలు సేకరించి, వాటిని నాటి, సంరక్షించి, వాటిని పెద్ద చేశారని ఇప్పుడు ఆయన నివాసం ఉండే రెడ్డిపల్లి గ్రామానికి వెళ్ళే దారిలో నీడను ఇచ్చే చెట్లన్ని ఆయన నాటినవేనని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కోట్లాది మొక్కలను నాటి పచ్చదనానిక పునాది వేసిన చెట్ల మనిషి వనజీవి రామయ్య అని, ఆయన పుడమి తల్లికి చేసిన కృషికి 2017లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును అందజేసిందని తెలిపారు. కుటుంబ సభ్యులు నిరంతర కృషి చేశారని ఆయన ద్విచక్రవాహనంపై "వృక్షో రక్షతి రక్షిత: " అనే పేరుతో పల్లె పల్లెకి తిరిగి, చెట్లను నాటి, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారని ,నిస్వార్థమైన వారి ఆశయం ఆక్సిజన్ లా..., వారి ఆచరణ పచ్చని చెట్టులా భవిష్యత్తు తరాల పర్యావరణ పరిరక్షణ ఆలోచనలకు బాటలు వేయాలని కోరారు. వనజీవి రామయ్య కి బాధాతప్త హృదయంతో అశృనివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# డా : బి ఆర్ అంబేద్కర్ సామాజిక సంస్కరణల సూర్యుడు

**– "న్యాయం అంటే సమానత్వం,స్వేచ్ఛ,సోదర భావం కలిసిన జీవన విధానం. ఇదే నిజమైన స్వాతంత్ర్యం "**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.బాబా సాహెబ్ గా గౌరవంగా పిలువబడే డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడు, సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త,న్యాయవేత్త, రాజనీతిజ్ఞుడు. నాటి వారి పోరాట ఫలితమే నేటి భారత ప్రజాస్వామ్యపు బలమైన పునాది మరియు శక్తివంతమైన స్వరం.అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన సూర్యుడు. భారతరత్న బిరుదాంకిత నవయుగ ప్రపంచ రత్నం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మధ్యప్రదేశ్ లోని ఇండోర్ జిల్లాలోని మోవ్ అనే గ్రామంలో 1891 ఏప్రిల్ 14న జన్మించారు. తల్లి బీమాబాయి,తండ్రి రాంజీ మలోజీ సక్పాల్. తల్లిదండ్రులకు 14వ సంతానం. బాల్యంలో సామాజిక, ఆర్థిక అవమానాలకు, కుల వివక్షతకు గురయ్యాడు.నిమ్న కులాలకు పాఠశాలలో నీరు త్రాగడానికి కూడా అనుమతి లేకపోవడం ఆనాటి సామాజిక దురాచారాలకు దర్పణం. నో ప్యూన్ నో వాటర్ అనే దుస్థితి. ఈ రకమైన అణిచివేత విధానాలే కులవివక్షతకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయపోరాటానికి ప్రేరణగా మారింది.

### విద్యారత్న

1907లో తన మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణత తర్వాత సంవత్సరం బొంబాయి విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఎల్ ఫిన్ స్టోన్ కళాశాలలో చేరాడు. 1912లో ఆర్థిక రాజనీతి శాస్త్రంలో డిగ్రీ పొందాడు. 1913లో 22 సంవత్సరాల వయసులో అంబేద్కర్ కు న్యూయార్క్ నగరంలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యకు అవకాశాలను అందించడానికి రూపొందించిన సాయాజీరావు గైక్వాడ్ ఏర్పాటు చేసిన పథకం కింద మూడు సంవత్సరాల పాటు బరోడా స్టేట్ స్కాలర్షిప్ లభించింది. 1915 వ సంవత్సరంలో కొలంబియా విశ్వవిద్యాలయం ఎం ఏ డిగ్రీ ని ప్రధానం చేసింది.1927 లో కొలంబియా విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్ లో పిహెచ్ డి. పూర్తి చేశాడు. 1923 వ సంవత్సరంలో గ్రేస్ ఇన్ లండన్ లా కాలేజ్ నుండి బారిష్టర్ ఎట్ లా పట్టా పొందాడు. 1925 వ సంవత్సరంలో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి పీహెచ్డీ పూర్తి చేశాడు. ప్రపంచవ్యాప్తంగా యువ న్యాయవాదులందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప ప్రేరణా శక్తి.

### సామాజిక సంస్కరణోద్యమనేత

1920 జనవరి 31న మూక్ నాయక్ పక్షపత్రిక (స్వరం లేని వారి కోసం నాయకుడు) అని అర్థం వచ్చే మరాఠీ పత్రికను ప్రారంభించాడు. అణ గారిన వర్గాల ఆందోళనలు వినిపించడానికి ఈ పత్రిక ప్రారంభించాడు. సామాజిక ఉద్యమంలో ఇది కీలక మాధ్యమంగా నిలిచింది. 1924లో బొంబాయిలో బహిష్కృత హితకారిణి సభను స్థాపించారు. అణగారిన వర్గాలలో విద్య, ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, వారిలో సామాజిక, రాజకీయ అవగాహన కలిపించడం దీని ప్రధాన లక్ష్యం. 1927 ఏప్రిల్ 3న బహిష్కృత భారత్ అనే వార్తాపత్రిక ప్రారంభించబడింది. ఇది అణిచివేత కు గురైన వర్గాలు, నిమ్న కులాలు, దళితుల సంక్షేమం కోసం ప్రారంభించబడినది. 1927 మార్చి 20 న చావదర్ ట్యాంకు వద్దకు చేసిన మహద్ మార్చ్ కు నాయకత్వం వహించారు. సత్యాగ్రహ దళిత ఉద్యమంలో ఇది ఒక కీలక సంఘటన. ప్రజా చెరువు నుండి నీరు త్రాగే హక్కు కోసం ఉద్యమించి విజయం సాధించారు.భవిష్యత్ ఉద్యమాలకు ఇది కేంద్ర బిందువై మరిన్ని సామాజిక సంస్కరణలకు మార్గం సుగమం చేసింది. 1930లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో జరిపిన కాలారాం ఆలయ ప్రవేశ సత్యాగ్రహ ఉద్యమం దళితులకు పూజలు చేసే హక్కులను మరియు సమానత్వం సాధించడానికి నిర్ధారించింది. భారతీయ సమాజంలో సమానత్వ హక్కుల సాధన, చర్చను రూపొందించడంలో ఈ ఉద్యమం కీలక పాత్ర పోషించింది. మానవ హక్కులు మరియు సామాజిక న్యాయం పోరాటంలో ఇది మైలురాయిగా నిలిచింది. 1928లో రాజ్యాంగ సంస్కరణలపై,దళిత, అణగారిన వర్గాల డిమాండ్ల సాధన కోసం సైమన్ కమిషన్ ముందు తన వాదనలు వినిపించారు. లండన్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొన్నారు. 24 సెప్టెంబర్ 1932లో జరిగిన పూణే ఒప్పందం ద్వారా డిప్రెస్డ్ క్లాసెస్ కోసం స్థానిక ఎన్నికల్లో రిజర్వ్ స్థానాలు కల్పించడం, వారి రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం జరిగింది. అణగారిన వర్గాలకు రాష్ట్ర,కేంద్ర శాసనసభల్లో ప్రవేశించే అవకాశం లభించింది.భవిష్యత్ రాజకీయ సంస్కరణలు మరియు సామాజిక క్రియాశీలతకు పునాదివేసింది.

### రాజకీయ క్రియాశీలత

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1926లో బొంబాయి లెజి స్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా బ్రిటిష్ ప్రభుత్వం ద్వారా నామినేట్ అయ్యారు. దళితుల హక్కుల కోసం శక్తివంతంగా మాట్లాడా రు. 1936లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు. కార్మికులు, దళితుల హక్కుల కోసం పోరాడారు. జాగిర్దారీ వ్యవస్థను రద్దు చేయాలని గట్టిగా వాదించారు. 1937లో లేబర్ పార్టీ తరఫున పోటీ చేసి 15 స్థానాలు గెలుచుకున్నారు. ఇది తొలి రాజకీయ విజయం. 1942లో షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ స్థాపించారు.ప్రత్యేకంగా దళితుల రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రారంభించిన రాజకీయ సంస్థ ఇది. 1942లో భారత గవర్నర్ జనరల్ మండలికి కార్మిక సభ్యునిగా(1942-46) నియమితులయ్యారు. 1946లో బాంబే ప్రెసిడెన్సీ కాన్స్టిట్యూషన్ అసెంబ్లీ సభ్యుడు అయ్యాడు. రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్ర వహించాడు. స్వతంత్ర భారతదేశపు మొదటి మంత్రివర్గంలో(1947-51) న్యాయశాఖ మంత్రిగా నియమితులయ్యారు మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించే డ్రాఫ్టింగ్ కమిటీకి చైర్మన్ గా (1947-50) వ్యవహరించారు. 1952లో బొంబాయి రాష్ట్రం నుండి రాజ్యసభకు నామినేట్ చేయబడ్డారు. జీవితాంతం(1956) వరకు ఈ పదవిలో కొనసాగారు . 1956లో బౌద్ధ మతాన్ని స్వీకరించి నవయాన బౌద్ధ ఉద్యమాన్ని ప్రారంభించారు.



బహుభాషా కోవిదుడు, సుమారు 50 కి పైగా రచనలు చేసి సామాజిక స్పృహ రగిలించిన పోరాట వీరుడు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి "డాక్టర్ ఆల్ సైన్స్ "అనే డిగ్రీ ని పొందిన ఏకైక వ్యక్తి.

### ఆర్థిక సంస్కరణలు

హిల్టన్ అండ్ యంగ్ కమిషన్ కు తన సిఫారసులు సమర్పించడం ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటును గణనీయంగా ప్రభావితం చేశారు. అంబేద్కర్ భూమిని సామాజిక ఆస్తిగా పరిగణించారు.భూ సంస్కరణలు ముఖ్యమని వాదించారు. నిరుద్యోగ నిర్మూలనకు పారిశ్రామికీకరణ వేగవంతం చేయాలని సూచించారు.

### రాజ్యాంగ నిర్మాత

రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు.సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల రక్షణ కోసం నిబంధనలు నిర్ధారించడంలో కీలకపాత్ర పోషించారు. మరియు వ్యక్తిగత హక్కుల సూత్రాలను ప్రతిష్టించారు.

### బౌద్ధమత ఆలింగనం

1956 అక్టోబర్ 14న నాగపూర్ లో జరిగిన చారిత్రాత్మక వేడుకల్లో బౌద్ధ మతాన్ని స్వీకరించి ఇదే సమయంలో" బుద్ధుడు మరియు అతని ధర్మం" గ్రంథాన్ని పూర్తి చేశాడు.ఖాట్మండులో జరిగిన జగతిక్ బౌద్ధ మత మండలిలో డాక్టర్ అంబేద్కర్ కు "బోధి సత్వ " అత్యున్నత గౌరవ బిరుదును ప్రధానం చేశారు. ప్రముఖ బౌద్ధ సన్యాసి మహంతి వీర్ చంద్రమణి డాక్టర్ అంబేద్కర్ ను నేటి కాలపు" ఆధునిక బుద్ధుడు" అని అభివర్ణించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఒక అసాధారణ ప్రస్థానం. రాజ్యాంగ నిర్మాతగా, సంస్కర్తగా వారి వారసత్వం శాశ్వతంగా హృదయాల్లో నిలిచిపోతుంది. వారి జీవితం విద్య,సమానత్వం, స్వేచ్ఛ, సాహసం అనే విలువలకు ప్రతీక. కోట్లాది స్వరం లేని మూగ ప్రజలకు గొంతుకై నిలిచాడు. పండితులు,ఆలోచనపరులు, బడుగు, బలహీన సామాజిక వర్గాలకు ఆరాధ్య దైవం. రాజకీయ, సామాజిక ప్రజాస్వామ్యం కలగలిసి జాతీయ ఐక్యతకు తోడ్పడతాయని అభిప్రాయపడ్డాడు. అంబేద్కర్ వారసత్వం సామాజిక న్యాయ ఉద్యమాలకు నిత్య ప్రేరణతో స్ఫూర్తినిస్తుంది. 1956 డిసెంబర్ 6న అంబేద్కర్ ఢిల్లీలో మహాపరి నిర్వాణం పొందారు. బిఆర్ అంబేద్కర్ జన్మ శతాబ్ది సంవత్సరం అయిన 1990- 1991 సంవత్సరాన్ని సామాజిక న్యాయ సంవత్సరం గా భారత ప్రభుత్వం ప్రకటించుకొని ఆయనను గౌరవంగా సత్కరించుకుంది. 1990 ఏప్రిల్ 14 న దేశ అత్యున్నత గౌరవ పురస్కారం భారతరత్నను ప్రధానం చేశారు. భారతదేశ చరిత్రలో అంబేద్కర్ ది శిఖర సమాన వ్యక్తిత్వం. వారు చేసిన సేవలు సువర్ణాక్షరాలతో లిఖించదగినవి. వారి ఆశయాలను ముందుతరాలకు తీసుకువెళ్లటమే వారికి మనం అర్పించే నిజమైన ఘననివాళి.

## సిపిఐ అద్వర్యంలో వక్స్ బోర్డు బిల్లు రద్దు చేయలని నిరసన

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లు కు వ్యతిరేకంగా రద్దు చేయాలని సిపిఐ అద్వర్యం లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శి యర్రబాబు, మండల కార్యదర్శి యమాల గోపాలరావు తో కలిసి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం తుట్ల పొడుస్తూ భారతదేశ లౌకిక వాదాన్ని దెబ్బతీస్తుందని ,వక్స్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ వెంటనే విరమిచ్చుకోవాలని ,ఈ చట్టం వల్ల ఎంతోమంది పేద ముస్లింలకు అన్యాయం జరుగుతుంది అన్నారు ,నరేంద్ర మోడీ ప్రభుత్వం కులమత రాజకీయాలను చేస్తుందని అన్నారు ,ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం వక్స్ బోర్డ్ బిల్లును రద్దు చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు ,మోటా కొండ, రామకృష్ణ ,ఎస్కే షరీఫ్ ,మధు ఆళ్ల రాంబాబు, బండారుపల్లి ముత్తయ్య ,ముస్లిం సోదరులు షేక్. సొందుసాహెబ్.కాంగ్రెస్ పార్టీ నాయకులు. సయ్యద్. అన్వర్. రసూల్,మీరా,షేక్.వలీజాన్.షేక్.ఉద్దండు, కౌసర్ ,షరీఫ్, అఫ్జల్, రైహిన్ ఫిరోజ్ రహీం అక్రమ్ , తదితరులు పాల్గొన్నారు...

## పద్మశ్రీ వనజీవి రామయ్యకు జన విజ్ఞాన వేదిక నివాళి

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**



పద్మశ్రీ వనజీవి రామయ్యకు జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ నివాళులర్పించింది. దరిపల్లి రామయ్య పెద్దగా చదువుకోకపోయి నప్పటికీ గత 65 సంవత్సరాలుగా మొక్కలను నాటుతూ వృక్షాలుగా అభివృద్ధి చేస్తూ ప్రకృతి ని అందంగా మలుస్తూ మురిసిపోయేవారని పేర్కొంది. విత్తనాలు సేకరించడం, రోడ్ల వెంట పాఠశాలలు, కార్యాలయాలు మొదలగు పబ్లిక్ ప్రదేశాలలో నాటి పెంచి పోషించడం ఒక అలవాటుగా మార్చుకున్నారని, వారి దైనందిన జీవితంలో ఇది ఒక భాగంగా చేసుకుని వనజీవి రామయ్య గా మారారని పేర్కొంది. ఇలా కోటికి పైగా మొక్కలను నాటి సంరక్షించటంతో 2017 లో భారత ప్రభుత్వం చే అవార్డు పొంది 'పద్మశ్రీ' వనజీవి రామయ్యగా మారారని తెలిపింది. .తన సైకిల్ ను ఆ తర్వాత మోటార్ వాహనం, ఏదైతేనేం వృక్షో రక్షితః రక్షతి అనే నినాదంతో నిండిపోయేది తన దేహం సహితం అనే నినాదాలతో తిరిగేవారని పేర్కొంది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయిలో నిర్వహించి చెకుముకి సంబరాల్లో ఆయన ఎన్ఐటి వరంగల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని తెలిపింది. ప్రకృతి పట్ల ఉన్న ప్రేమ మనందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన లేని లోటు ఎవరూ పూడ్చలేనిదని పేర్కొంది. నివాళులర్పించినవారిలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు వి.మోహన్, సీనియర్ నాయకులు ఎస్వీఆర్ పురుషోత్తమరావు, రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 13 ఏప్రిల్ 2025

# కోటి మొక్కల ప్రదాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు

**– తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**– వనజీవి మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





కోటి మొక్కల ప్రదాత.... పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య అకాల మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మృతి చెందటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణకు దశాబ్దాల కాలంగా కృషి చేశారని కొనియాడారు. కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ ప్రేమికులకు ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుడిని కోల్పోవటం బాధాక రమని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆయన భార్య జానమ్మకు , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం

**-వనజీవి మరణం.. రాష్ట్రానికే కాదు.. దేశానికే లోటు**

**-మరణ వార్త.. సీఎంఓ దృష్టికి తీసుకెళ్లాను**

**-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**-రెడ్డిపల్లిలో వనజీవి రామయ్యకు ఘన నివాళులు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





తన జీవితం మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య వంటి గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లిలో రామయ్య మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. వనజీవి రామయ్య తపనంతా.. మొక్కలు పెంచడం, సంరక్షించడమేనని.. కోటికి పైగా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మరణించేంత వరకు వన సంరక్షణే ధ్యేయంగా శ్రమించి.. భావితరాలకు స్ఫూర్తి నింపారని అన్నారు. అలాంటి మహానుభావుడి మృతి రాష్ట్రానికే కాదు.. యావత్తు దేశానికే లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య మరణ వార్త విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్, జెసిలకు తెలిపి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో..: మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ బాబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ టీ. వీరా రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, పంతులు నాయక్, రామ్మూర్తి నాయక్, లింగాల రవికుమార్, కార్పొరేటర్ నిరంజన్, సీపీఐ నేత మౌలానా, బోడా వెంకన్న, పాపా నాయక్, మొగిలిచర్ల సైదులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి అధికారం లోకి రావాలి

**-ప్రజల ఆకాంక్షలను దారి మళ్లించి కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్**

**-కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**






తెలంగాణ లో బీజేపీ అధికారం లోకి వస్తేనే అభివృద్ధి పరుగులు తీస్తుందని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో శనివారం గావ్ చలో అభియాన్ కార్యక్రమం ను నిర్వహించారు.గ్రామంలో ప్రదర్శన చేశారు. దివ్యాంగులు,ప్రజలను కలిసి వివిధ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీధులను శుభ్రం చేశారు. విశ్వకర్మ రుణాలు పొందిన లబ్దిదారులను ఘనంగా సన్మానించారు.దూగాడ మిషన్ యూనిట్ల ను ప్రారంభించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గతం లో చేతివృత్తిదారులను విస్మరించారని అన్నారు. మోడీ పాలన లో చేతివృత్తిదారులకు పెద్దపీట వేశారని అన్నారు. కేంద్రం ప్రవేశపెటే పథకాల గురించి విస్తుతంగా ప్రచారం చేశారని అన్నారు. బిజెపితోనే దేశం అభివృద్ధి చెందుతున్నది అన్నారు. రేపు కార్మికులు అన్ని వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. జగన్ గారు తెలంగాణలో బిజెపికి అధికార వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.కేంద్రం అందించే నిధులు రాష్ట్రం దారి ముగించకుండా పంచాయతీలకు నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల ఆకాంక్షలు దారి మళ్లించి పంపవడుకుంటున్నారని అన్నారు.బిజెపిని స్థానికంగా బలోపేతం చేయాలని సూచించారు. జమ్మూ కాశ్మీర్ ఆర్టికల్ 370 ని తొలగించినట్లు తెలిపారు.2014 ముందు ధాన్యంకు ధర ఎలా ఉంది... ఈరోజు ఎలా ఉంది రైతులు చూస్తున్నారని అన్నారు. మోడీకి అండగా అందరూ నిలబడాలని సూచించారు. ఫసల్ బీమా పథకం ను కెసిఆర్ రేవంత్ రెడ్డిలో అమలు చేయలేదని అన్నారు.బిజెపి ప్రభుత్వంకు బిజెపి తర ప్రభుత్వాలకు ఎలాంటి వివక్ష చూపడం లేదని అన్నారు.ఈ కార్యక్ర మంలో కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,చంద్రశేఖర్,కృష్ణారావు, మండల అధ్యక్షుడు పార్వతి సుధాకర్, నాయకులు తోగాటి నాగచారి, సయ్యద్ మోహినిద్దీన్,షేక్ షర్ఫుద్దీన్, ఎలిగేటి గిరి,పురాణం దివాకర్,గల్లా సాయి,కొండ హర్ష,కందరబోయిన గోపి,కే లక్ష్మీనారాయణ,కే అప్పారావు, వెంకటేష్,వెంకటేశ్వర్లు,బోల్ల రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ముక్కోటి వనవీరుడికి టియుడబ్ల్యుజె (ఐజెయు) నివాళి

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**




ప్రక్రతి ప్రేమికుడు,తన తుది శ్వాస వరకు పుడిమి పచ్చదనం కోసం పరితపించిన పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం పట్ల టియుడబ్ల్యుజె ఐజెయు ఖమ్మం జిల్లా కమిటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ప్రకృతిని గురువుగా భావించి తన యావత్ జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేశారని ప్రతి రోజు విత్తనాలు సేకరించి, వాటిని నాటి, సంరక్షించి, వాటిని పెద్ద చేశారని ఇప్పుడు ఆయన నివాసం ఉండే రెడ్డిపల్లి గ్రామానికి వెళ్ళే దారిలో నీడను ఇచ్చే చెట్లన్ని ఆయన నాటినవేనని జిల్లా కమిటి పెర్కోంది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కోట్లాది మొక్కలను నాటి పచ్చదనానిక పునాది వేసిన చెట్ల మనిషి వనజీవి రామయ్య అని,ఆయన పుడమి తల్లికి చేసిన క్రషికి 2017లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును అందజేసిందని, ఆ సందర్భంగా టియుడబ్ల్యుజె ఐజెయు ఆధ్వర్యంలో వనజీవి రామయ్యను సత్కరించడమే కాకుండా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆగస్ట్ 15న ఆయన చే జాతీయ పతాకాన్ని ఆవిష్కరింజజేసి ప్రెస్ క్లబ్ లో గౌరవ సభ్యులుగా ప్రకటించడం జరిగిందన్నారు .పచ్చదనం కోసం మాత్రమే కాదు, సామాజిక చైతన్యం కోసం కూడా రామయ్య తో పాటు ఆయన భార్య ,కుటుంబ సభ్యులు నిరంతర కృషి చేశారని ఆయన ద్విచక్రవాహనంపై "వృక్షో రక్షతి రక్షిత: " అనే పేరుతో పల్లె పల్లెకి తిరిగి, చెట్లను నాటి, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారని ,నిస్వార్థమైన వారి ఆశయం ఆక్సిజన్ లా..., వారి ఆచరణ పచ్చని చెట్టులా., భవిష్యత్తు తరాల పర్యావరణ పరిరక్షణ ఆలోచనలకు బాటలు వేయాలని కోరుకుంటూ.. వనజీవి రామయ్య కి బాధాతప్త హృదయంతో అశ్రునివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. .సంతాపం ప్రకటించిన వారిలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,స్టేట్ కౌన్సిల్ మెంబర్ సామినేని మురారీ,నగర అధ్యక్ష కార్యదర్శులు మైసపాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా ఎలక్టానిక్ మీడియా కార్యదర్శి కనకం సైదులు తదితరులు ఉన్నారు.

## వనజీవికి నివాళులర్పించిన టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) నేతలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



పద్మశ్రీ అవార్డు గ్రహీత కోటి మొక్కలు నాటి హరిత వనాల పెంపుకు పునాదులు వేసిన వనజీవి రామయ్యకు టియుడబ్ల్యూజే( ఐజేయు) ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా వాసిగా ఈ ప్రాంతంలో లక్షలాది మొక్కలు నాటి ఇతరులకు మొక్కలు నాటడం పై అవగాహన కల్పించిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య అని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. దరిపల్లి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయాన్ని తెలుసుకొని ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి వనజీవి రామయ్య భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనం వెంకటేశ్వర్లు తో పాటు , జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు కవి, రచయిత ప్రసేన్ , గోసుల నాగేశ్వరరావు, సుధాకర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# 25 కోట్లు కేటాయించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## -త్వరలో ప్రారంభానికి ఏర్పాట్లు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తెలంగాణ చిన్న తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి.. మండల కేంద్రం నుండి రాజుపాలెం వరకు 25 కోట్ల తో రెండు లైన్ల రహదారి ప్రారంభం త్వరలో జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్ద కాలము నుండి జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని అన్నారు. నాడు ఆంధ్రప్రదేశ్.. తెలంగాణ రాష్ట్రం ప్రజలు , జమలాపురం దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అన్నారు. దీనికి కారణం రెండు లైన్ల రహదారి కి 25 కోట్ల మంజూరు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కృషి మరువ లేనిదని అన్నారు. గతంలో సింగిల్ రోడ్డు ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకున్నాయని , భక్తుల కోరిక మేరకు బట్టి విక్రమార్క



దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలని, వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులకు సౌకర్యంగా ఉండాలని , రెండు లైన్ల రహదారిని మంజూరు చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో లక్షలాది భక్తులు, రైతులు .. రెండు లైన్ల రహదారి ఎన్నో సంవత్సరాల కోరిక జమలాపురం వెళ్ళటానికి నెరవేరిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డిఅన్నారు. ఈ కార్యక్రమం ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, మధిర ఏఎంసి సభ్యులు జి.బాబురావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీను, మండల నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, యన్నం వెంకటేశ్వర రెడ్డి, పిల్లి బోస్ పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం ....

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

## -కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల













ఖమ్మం (సూర్య బ్యూరో):

కార్పోరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు .శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచంలో మన పిల్లలు దీటుగా నిలబడాలనే లక్ష్యంతో యూకే కేంబ్రిడ్జి కరికులంతో సెడార్ వ్యాలీ పాఠశాల నిర్వహించడం సంతోషమని అన్నారు. సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రజలకు రీజనబుల్ ఫీజులతో హైదరాబాదులోని కార్పొరేట్ స్థాయికి దీటుగా సదుపాయాలతో బోధన అందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్పోరేట్ స్థాయిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మించిన తర్వాత నిర్వహణ పకడ్బందీగా చేసేందుకు కూడా ప్రణాళికలు తయారు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజల పట్ల కమిట్మెంట్ ఉండే పాఠశాలలు రావాలని, తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చాలని మంత్రి స్కూల్ యాజమాన్యానికి తెలిపారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 6 నెలల క్రితం వచ్చినప్పటికీ నేటికి చాలా మార్పు ఈ పాఠశాలలో వచ్చిందని, అందుబాటులో ఉన్న 6 ఎకరాల స్థలంలో స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు, ఇన్ ఫ్రా స్ట్రక్చర్ తయారు చేయడం ప్రశంసనీయమని ఎంపీ అభినందించారు. ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో కేంబ్రిడ్జి కరికులంతో విద్యా బోధన తీసుకురావడం జరిగిందని అన్నారు.

అంతకుముందు స్కూల్ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్స్ట్రుమెంట్ ప్లే విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త మాజీ ఇస్రో మిషన్ డైరెక్టర్ డాక్టర్ టి.కె. సుందర మూర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ఆర్ అండ్ బి అధికారులు, కరెస్పాండెంట్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మామిడి పంట పండించే రైతుల ప్రయోజనాల కొరకు

## ప్రత్యేకం మామిడి పండ్ల విక్రయ మార్కెట్ ఏర్పాటు

ఖమ్మం (సూర్య బ్యూరో):





ఖమ్మం జిల్లాలో మామిడి పంట పండించే రైతుల ప్రయోజనార్థం ఒక ప్రత్యేక మామిడి పండ్ల విక్రయ మార్కెట్‌ను ఖమ్మం పట్టణంలో ఖానా పురం హవేలీ పోలీస్ స్టేషన్ పక్కన వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల ఇవ్వడం జరిగినది. కావున మామిడి మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగు తుంది. ఈ మార్కెట్లో నేరుగా రైతులు వారి మామిడి పండ్లను తీసుకువచ్చి వినియోగదారులకు అమ్ముకుంటారు. ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఉండదు. దీనివలన రైతులకు లాభదాయకంగా ఉంటుంది మరియు కొనుగోలుదారులకు క్వాలిటీ మ్యాంగోస్ అందుబాటులో ఉంటాయి. రైతులకు మంచి ధర అందుతుంది. ఈ మార్కెట్ ద్వారా రైతులు పండించిన పంటను వారే స్వయంగా విక్రయ కేంద్రాల ద్వారా వినియోగదారులకు కార్బైడ్ రహిత మామిడి పండ్లను విక్రయించడానికి అవకాశం లభిస్తుంది.

**మార్కెట్ కి మామిడి తెచ్చే ముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నిబంధనలు:**

1.రైతులు వచ్చి స్వయంగా మామిడి పండ్లను మార్కెట్లో అమ్ముకోవాలి. మామిడి తోట ఉన్న రైతులకు మాత్రమే అవకాశం ఉంటుంది. 2. కార్బైడ్ రహిత మామిడి పండ్లను మాత్రమే అమ్మాలి. 3. రైపెనింగ్ చాంబర్లో ఇథలిన్ గ్యాస్ తో మాగబెట్టిన పండ్లను అమ్ముకోవాలి. 4. రైతులు వారి మామిడి పండ్లను ప్లాస్టిక్ క్రేట్స్ లలో తెచ్చుకొని రైపనింగ్ ఛాంబర్లో పెట్టాలి5. జిల్లాలో మొత్తం రైపనింగ్ చాంబర్ల వివరాలు,

ఖమ్మం లో అందుబాటు లో ఉన్న రైపెనింగ్ చాంబర్స్ ..1.అమృత రైపెనింగ సెంటర్,కైకండై గూడెం , వెంకటేశ్వరరావు: 9399393934.2. మదీనా ఫ్రూట్ కంపెనీ గోపాలపురం జానీ 9866316713 ,3. హరిత ఫ్రూట్స్ తనికెళ్ళ నరసింహారావు 996383 2516 4. లక్ష్మీ నరసింహ ఫ్రూట్స్ మల్లారం రోడ్డు తల్లాడ 9866384238 5. ఖాసిం ఫ్రూట్స్, రామకృష్ణాపురం, చింతకాని,9848325594.మరియు మామిడి పండ్లను రైపెనింగ్ చాంబర్లలో మాగ పెట్టడానికి రైపనింగ్ చాంబర్ యాజమానులు నిర్దేశించిన ధరలను రైతులే చెల్లించాలి.

**కావున జిల్లాలో ఆసక్తి గల మామిడి రైతులు ఈ దిగువ తెలుపబడిన ఉద్యాన అధికారులను సంప్రదించగలరు.**

1. శ్రీ మతి %ూ%. అపర్ణ పాలేరు 8977714104 కూసుమంచి తిరుమలాయపాలెం నేలకొండపల్లి ఖమ్మం రూరల్ ,2. శ్రీ ఆకుల వేణు 8977714105 వైరా కొనిజర్ల కారేపల్లి, ఎన్కూర్ ,కామేపల్లి ,3. శ్రీ జి .నగేష్ 8977714103 ఖమ్మం అర్బన్ , రఘునాధపాలెం, కల్లూరు , తల్లాడ,పెనుబల్లి,4. శ్రీ ఏ . విష్ణు ఉద్యాన అధికారి మధిర ఎర్రుపాలెం ,బోనకల్, చింతకాని,ముదిగొండ 8977714113.5. కుమారి %స్త్ర% . శ్రావణి సత్తుపల్లి, వేంసూరు 8977714114

ఎం.వి. మధుసూదన్, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఖమ్మం.

# వనజీవి దేశాకే తలమానికం

ఖమ్మం (సూర్య బ్యూరో):

వనజీవిగా గుర్తింపుపొంది జాతి గర్వించదగ్గ పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య యావత్ జాతికి తలమానికమని కొనియాడారు. తాను ఎంచుకున్న లక్ష్యం సాధించేందుకు రామయ్య గారు తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. శనివారం రెడ్డిపల్లి గ్రామంలో అయన మృతదేహన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నడూ అవార్డుల కోసం వెంపర్లాడలేదని స్వయంకృషితోనే కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డు తనను వరించిందని ఇది కేవలం ఆయన ఇన్నేళ్లుగా పడిన శ్రమ కోటి మొక్కలు నాటిన ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. అవార్డులవల్ల కొందరు స్థితి మారుతుందని జాతీగర్వించదగ్గ అవార్డు స్వంతమైనప్పటికీ ఆయన ఎప్పటి మాదిరిగానే తాను పుట్టి, పెరిగిన గ్రామంలో మాములు జీవితం గడపడం గొప్పవిషయమన్నారు. పూర్తి ఆరోగ్యంగా ఉన్న అయన ఆకస్మికంగా మరణించడం విచారకరమన్నారు. వ్యక్తిగతంగా సంఘ పరంగా లోటని పేర్కొంటూ, ఆవేదన వ్యక్తంచేశారు. (కోటి మొక్కలు నాటలానే )తన లక్ష్యానికి బీజాలు ఏర్పడిన రెడ్డిపల్లి గ్రామంతో పాటు మండల, జిల్లా, జాతీయస్థాయి లో కూడా విషాద ఛాయలు అలుముకున్నాయని అన్నారు. అకాల మరణ వార్త తెలిసిన వెంటనే తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యామని, నిన్న సాయంత్రం మా టీఎన్జీవో బాధ్యులు కలిసి మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకొని తెలవారేసరికి మృత్యువాత పడిన విషయం



జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు పద్మశ్రీ అవార్డు పొందిన రామయ్య సాదాసీదా సామాన్య జీవితాన్ని అనుభవిస్తూ ఇతరులకు మార్గదర్శిగా జీవించారని, ఎవరితోనూ పోటీతత్వం లేకుండా తాను ఎంచుకున్న పనిపైన నిబద్ధతే అతన్ని లక్ష్యాన్ని చేరువచ్చేసిందనే అభిప్రాయ వ్యక్తం చేశారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులు ఓదార్పు దయచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రామయ్య భార్య దరిపల్లి జానమ్మ కలిసి సభ్యులతో కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఎలా జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు జెడ్ ఎస్ జైపాల్, జిల్లా నాయకులు ఎస్ లలిత కుమారి, పెద్దినేని రాధాకృష్ణ, భూసా చంద్రశేఖర్, కె రుక్మారావు, తదితరులు పాల్గొన్నారు...

# వనజీవి' కి నివాళులర్పించిన కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం సభ్యులు



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)** -వనజీవి రామయ్య జీవితం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకమని కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం సభ్యులు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మృతి పట్ల వారు సంతాపం తెలియజేసారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలకు వనజీవి చేసిన కృషి అభినందనీయమన్నారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రకృతి యోధుని కోల్పోయిందని తెలిపారు. ప్రపంచ పర్యావరణరక్షణకు రామయ్య మొక్కలు నాటే విధానం అనన్య సామాన్యమన్నారు. హరితహారాన్ని ప్రజల్లోకి తీసు తీసుకెళ్లేందుకు వారు అనుసరించిన విధానం చాలా గొప్పగా ఉందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పిన కోటి మొక్కల ప్రధాత స్ఫూర్తి మరువలేమన్నారు. రామయ్య కృషికి కేంద్రం పద్మశ్రీ అవార్డుతో ఘనంగా సత్కరించింది. ఆయన మరణం పర్యావరణానికి తీరని లోటని, ప్రపంచ పర్యావరణ వేత్తని కోల్పోయామన్నారు. ఆయన ఆశయాలను పనికిపుచ్చుకుందామని, చెట్లని ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి, పచ్చదనాన్ని భావి తరాలకు వ్యాప్తి చేసిన వనజీవి మరణించడం ధరిత్రికి తీరని లోటు. కొత్తగూడెంలో 2021, 2022లో నిర్వహించిన ఔషధ మొక్కల ప్రదర్శనకు, ఆరోగ్య మహాసభలకు, వచ్చి వారు ఇచ్చిన విలువైన సందేశాన్ని ఈ సందర్భంగాకు గుర్తు చేసుకున్నారు. ఖమ్మంలోనే ఆయన స్వగ్రామం రెడ్డిపల్లి చేరుకొని, ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనకు నివాళులు అర్పించిన వారిలో పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్య, రాయి లక్ష్మి, ఆశ్రమం కోఆర్డినేటర్ సుగుణారావు, శ్రీరంగం సంపత్ కుమార్, మొక్కల సాంబయ్య, బంగారి శంకర్, హరితమిత్ర దైద వెంకన్న, ప్రకాష్, జైరాజ్ లు ఉన్నారు.



# ఇస్రో ఆధ్వర్యంలో విద్యార్థులకువేసవి తరగతులు

**జూన్ 23 నుండి27 వరకు తరగతులు నిర్వహణ.**

**అంతరిక్ష, పర్యావరణ, సాంకేతిక పరిజ్ఞానం పై శిక్షణ.**

**10వ తరగతి ఆపై ఇంటర్ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.**

**సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ శ్రీనివాస్.**




**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)** - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ ( ఐ ఐ ఆర్ఎస్ ), ఇస్రోలో ఒక భాగమైన డెహ్రాడూన్ ఆధ్వర్యంలో వేసవి తరగతులను నిర్వహిస్తోందని సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది జూన్ 23 నుండి జూన్ 27వరకు ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకున్న అవకాశం ఉందన్నారు. ఈ శిక్షణలో భాగంగా "పర్యావరణ అధ్యయనాల కోసం, రిమోట్ సెన్సింగ్ అండ్ జిఐఎస్" పై పాఠశాల. ఒక అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ శాస్త్రం, జియోస్పేషియల్ అనువర్తనాల పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఇది ఒక అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు. ఈ కోర్సులో విద్యార్థులకు రిమోట్ సెన్సింగ్ అండ్ జిఐఎస్ (జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్) పర్యావరణ అధ్యయనాలలో అనువర్తనాలను పరిచయం చేస్తుందని తెలిపారు. ఇది సహజ వనరుల పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ (తుఫానులు, వరదలు, కరువు, అడవి మంటలు) మరియు ఉపగ్రహ డేటాను ఉపయోగించి కాలుష్య ట్రాకింగ్ వంటి అంశాలను కవర్ చేస్తుందని వివరించారు. పాల్గొనేవారు ఐ ఐ ఆర్ ఎస్ వద్ద థియరీ సెషన్స్, హ్యాండ్-ఆన్ ఉదయం 9:15 నుండి ప్రతిరోజూ మధ్యాహ్నం 3:30 వరకు ప్రదర్శనలకు హాజరవుతారు, 10, 11, 12 వ తరగతి భారతీయ విద్యార్థులు ప్రతి పాఠశాల నుండి గరిష్ఠంగా ఇద్దరు విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు

**కోర్సు ప్రయోజనాలు**

కోర్సు ఫీజు లేదు (పూర్తిగా ఉచితం)..విజయవంతంగా పూర్తయిన తర్వాత ఇస్రో-ఐఆర్ఎస్ నుండి సర్టిఫికేట్...భోజనం మరియు రిఫ్రెష్మెంట్లు అందించబడతాయని వసతి కల్పించబడదని, డెహ్రాడూన్ వెలుపల నుండి ప్రయాణిస్తే విద్యార్థులు తమ బస ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అప్లికేషన్ ప్రాసెస్దరఖాస్తు ఫారమ్ ను పూరించండి. ఈ ప్రకటనతో జత చేయబడింది లేదా ఐఐఆర్ఎస్ వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేయబడింది..పూర్తి చేసిన ఫారమ్ను (ప్రిన్సిపాల్ సంతకం చేసిన) ఇమెయిల్ లేదా పోస్ట్ ద్వారా కు పంపించాలని తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 25,అని తుది నిర్ధారణ మే 12, 2025 లోగా విద్యార్థుల పాఠశాల ఇమెయిల్ కు పంపబడుతుందన్నారు. ఏదైనా ప్రశ్నల కోసం మెరైన్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్సెస్ గ్రూప్ కార్యాలయంఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ , ఇస్రో4కలిదాస్ రోడ్, డెహ్రాడూన్ - 248001 ఫోన్:0135-2524179 , సంప్రదించాలని తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తల మార్గదర్శకత్వంలో అంతరిక్షం, పర్యావరణ శాస్త్రాలను అన్వేషించడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశమన్నారు. పాఠశాలల్లోని ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల ప్రధాన చార్యులు ఈ ప్రోగ్రామ్ పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించి ఆసక్తి చూపిన వారితో దరఖాస్తు చేపించాలన్నారు.

# మా జీతాలు మా అకౌంట్లోనే వేయాలి

**అదన పనులకు అదనపు వేతనం ఇవ్వాలి**

**సిఐటియు జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ**




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**- స్కూల్స్ లో స్కావెంజర్స్ గా పనిచేస్తున్న కార్మికుల జీతాలు కార్మికుల అకౌంట్లోనే వేయాలని సిఐటియూ జిల్లా కోశాధికారి జి పద్మ సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కావెంజర్స్ స్కూల్ లలో గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచే స్తున్నారనీ గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల నుండి జీతాలు నేరు గా వారి ఖాతాలోనే వేసే వారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి జీతాలను ఇప్పుడు అమ్మ ఆదర్శ కమిటీలు స్కూల్ హెచ్ఎంలు జాయింట్ అకౌంట్ లో వేస్తున్నారని కష్టపడి పనిచేస్తున్న కార్మికుల జీతాలు కార్మికుల అకౌంట్లో వేయకుండా అధికారుల ఏకౌంట్లో ఎందుకు వేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాము చెప్పిన పని చేయాలి ఇష్టం ఉంటే చేయండి లేకపోతే మానేయ్ మీ స్థానంలో ఇంకెవరినైనా పెడతామని అధికారులు కార్మికులను బెదిరింపులు గురి చేయటం సరైన కాదని అన్నారు. స్కూల్లలో స్కా వెంజర్ పనులే కాకుండా అదనపూ పనులు రిజిస్టర్లు ఇవ్వడం రికార్డులు అందించడం పేపర్లు అందించడం ఎగ్జామ్ టైం లో డ్యూటీలు వేయడం ఇలా అనేక పనులు చేయిస్తున్నారని, అదనపు పనులకు అదన వేతనం ఏమాత్రం చెల్లించడం లేదని అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలన్నారు స్కావెంజర్స్ జీతాలను నేరుగా కార్మికుల ఏకౌంట్లోనే వేయాలని అధికారుల వేధింపులు ఆపాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని కనీస వేతనాలు అమలు చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని ఈఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్కావేంజార్స్ నిహారిక, పద్మ, రూత్, కళ్యాణి, శ్రీదేవి , రహమ, ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు

# సత్తుపల్లిలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేయాలి

**జీఎంను కోరిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**- కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఎప్పటి లాగానే ఏర్పాటు చేస్తూ అలాగే సత్తుపల్లి పీవీఎన్ఆర్ కాలనీ లో మొదటి సారి సమ్మర్ కోచింగ్ క్యాంపు ఏర్పాటు చేయాలని ఏరియా జీఎం ను ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకుల తో కలిసి శనివారం రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈసారి కూడా సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో సాఫ్ట్ బాల్,కొత్తగా కలుపుతూ (గతంలో ఉన్నటువంటి వాలిబల్ అథ్లెటిక్స్, ఫుట్బాల్, హాకీ, కిక్ బాక్సింగ్ )ఏర్పాటు చేసి మరికొన్ని ఆటలు పెంచే విధంగా చూడాలని కోరారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడడం ద్వారా వారు చురుకుగా ఉంటారని, కొన్ని ఆటలు పెంచినచో ఎక్కువ మంది పిల్లలు వచ్చి ఆడుకునే అవకాశం ఉంటుందని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ద్వారా తెలియజేస్తున్నామన్నారు. అలాగే సత్తుపల్లి కాలనీలో గతవారం దొంగలు తాళం వేసిన ఇండ్లలో దూరి లక్షల రూపాయలు దొంగతనం చేసి బీభత్సం సృష్టించడం జరిగింది, కాలనీవాసులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు, అందుకుగాను కాలనీలలో మంచి క్వాలిటీ గల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే, కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ లలో కారుణ్యం ఇన్వాల్యుడ్ పొందిన కార్మికుల పిల్లలకు కొత్తగూడెం ఏరియాలోని ఎం.వి.టీ.సీ, నందు ట్రైనింగ్ ఇవ్వాల్సిందిగా కొత్తగూడెం ఏరియా జి.ఎంని కోరడం జరిగింది. అందుకు వారు సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడతామని తెలియజేశారు. సత్తుపల్లి కాలనీలో త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# యువ వికాసం గడువును పెంచాలి

**ఆన్లైన్లో జరిగిన తప్పులను సరిచేసుకునేందుకు అవకాశం ఇవ్వాలి**

**మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప డిమాండ్**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)** - వరుసగా మూడు రోజుల సెలవు దినాలను దృష్టిలో ఉంచుకొని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే వారికి గడువును పెంచాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 14 వరకే గడువు ఉండడంతో గత మూడు రోజుల నుండి ఆన్లైన్ సెంటర్లో దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లిన నిరుద్యోగులకు మీసేవ కేంద్రాల్లో వెబ్ సైట్ అంతరాయం ఉండటంతో దరఖాస్తు దారులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. తక్షణమే సెలవు దినాలను దృష్టిలో పెట్టుకొని యువ వికాసం గడువును పెంచాలని నిరుద్యోగ యువత డిమాండ్ చేస్తున్నారని ఆయన అన్నారు. అలాగే ఆన్లైన్ చేసే సందర్భంలో జరిగిన తప్పులను అలాగే ఒక యూనిట్ బదులు మరొక యూనిట్ ఆన్లైన్లో పొరపాటున ప్రింట్ అయిన దరఖాస్తును సరిచేసుకునేందుకు మీ సేవ కేంద్రాల ద్వారా అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత 26 కులాలను బీసీ జాబితా నుండి తొలగించిన తర్వాత నష్టపోయిన శెట్టిబలిజ కులం వారికి రాజీవ్ యువ వికాసంలో అలాగే ఇతర పథకాల్లో వారికి నష్టం జరిగినదని అన్నారు. తక్షణమే వారిని దృష్టిలో పెట్టుకొని కుల ధ్రువీకరణ పత్రంతో సంబంధం లేకుండా తెల్ల రేషన్ కార్డు కలిగిన శెట్టిబలిజ కులం వారికి రాజీవ్ యువ వికాసంలో అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# యువతతో కలిసి సరదాగా క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే జారే



అనుకోకుండా వచ్చిన ఎమ్మెల్యేని చూసి ఆశ్చర్యానికి లోనైన యువత



## క్రీడల కోసం మైదానం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి యువత వినతి

చండ్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – ఆయన ఓ ఎమ్మెల్యే అయినా కూడా అవేమీ పట్టించుకోకుండా ఓ వ్యవసాయ క్షేత్రంలో కొంతమంది ముస్లిం యువకులు క్రికెట్ ఆడుతుండగా అక్కడికి వెళ్లి ఆయన కూడా బ్యాట్ పట్టి క్రికెట్ ఆడటం యువతకు ఆశ్చర్యాన్ని గురిచేసింది. వివరాల్లోకి వెళ్తే అశ్వరావుపేట నియోజకవర్గం చండ్రుగొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, శనివారం చండ్రుగొండ నుంచి రవికంపాడు వెళ్లే దారిలో ఊరి చివరన ఓ వ్యవసాయ క్షేత్రంలో కొంతమంది ముస్లిం యువకులు క్రికెట్ ఆడటానికి చూసి తన వాహనాన్ని నేరుగా వారి వద్దకు తీసుకువెళ్లి దిగారు. అక్కడే క్రికెట్ ఆడుతున్న యువత ఒక్కసారిగా ఎమ్మెల్యే ని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఎమ్మెల్యే సైతం కొంతసేపు బ్యాటింగ్, బౌలింగ్, చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్య పాత్ర పోషిస్తున్నాయన్నారు. క్రీడల్లో రాణించిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల దేశంతో పాటు రాష్ట్రానికి గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. అందుకే నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత చదువుకి క్రీడలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. తమకు క్రీడామైదానం లేకపోవడం వల్ల ఆటలాడుకోవడం కుదరడం లేదని కావున మండల కేంద్రంలో అన్ని క్రీడలు ఆడుకునే విధంగా మైదానం ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే స్థలం ఏర్పాటయ్యేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ఇజ్జర్, ఆర్టీసీ ఉద్యోగి జలీల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారం గోవింద్ రెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షుడు వసీం, ఇమ్రాన్, షబ్బీర్, జాహీద్, బషీర్, యాకూబ్ పాషా, నరేష్, మద్దిబోయిన, సీతారాములు, క్రీడాకారులు ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ బాబా, ఆర్ఎంపి వైద్యులు, సాబీర్, పాషా, ముజమ్మిల్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు జయప్రదం చేయండి

## జేబీపీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యెర్రా కామేష్



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 14న జరగనున్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుకగా కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం, మానవీయ విలువల పోరాటానికి గుర్తుగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో తిరుగులేని మహా నాయకుడని.ఆయన తన జీవితం మొత్తం వివక్షకు గురైన వర్గాల ఆకాంక్షలకు,హక్కుల కోసం పోరాటానికి అంకితమయ్యారన్నారు. రాజ్యాంగ నిర్మాతగా ఆయన వహించిన పాత్ర దేశానికి దారి చూపిందన్నారు. ఈనెల 14న కొత్తగూడెం పట్టణంలోని డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ప్రారంభమవుతాయని, కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు,జేబీపీ,వివిధ పార్టీల నాయకులు,సామాజిక ఉద్యమకారులు,మహిళా నాయకురాళ్లు,విద్యార్థి సంఘాలు,ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాయి,సున్న శివ చౌదరి,వినయ్,బాబీ,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గార్డెనింగ్,నర్సరీ కాంట్రాక్ట్ కార్మికుల పని వేళల్లో మార్పులు

## కృతజ్ఞతలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి ఫారెస్ట్ విభాగంలో వివిధ పార్కుల్లో మరియు కొత్తగూడెం నర్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేసవి నేపథ్యంలో ఏఐటీయూసి విజ్ఞప్తి మేరకు పనివేళలో మార్పులు చేసిన సింగరేణి ఫారెస్ట్ అధికారులకు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.శనివారం కొత్తగూడెం సింగరేణి నర్సరీ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులు విధినిర్వహణలో తీవ్ర అలసటకు గురి అవుతున్నారని వారికి ఉపశమనం కొరకు సింగరేణి ఫారెస్ట్ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల అభినందనలు తెలిపారు. అలాగే అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందించాలని, నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు కొత్త సర్కులర్ ప్రకారం కనీస వేతనాలు, సీఎం పిఎఫ్,బ్యాంకు వేతనాలు వెంటనే అమలకు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణకుమారి, శారద,లీల. రమా, జ్యోతి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహోమం"



పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం "చండీహోమం" దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 25 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516/- రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేసినారు. అనంతరం చండీహోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించారు.

# ఈనెల 27 న ఛలో వరంగల్





## కొత్తగూడెం నియోజకవర్గం నుండి వేలాదిగా తరలుతాం

## కీలారు నాగేశ్వరరావు, వనమా రాఘవ

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభకు ఈ నెల 27వ తేదీనఛలో వరంగల్ కు కొత్తగూడెం నియోజకవర్గం నుండి వనమా వెంకటేశ్వరరావు నాయకత్వం లో వెలాదిగా బిఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లానున్నారని బిఆర్ఎస్ నాయకులు కీలారు నాగేశ్వరరావు, వనమా రాఘవ అన్నారు. ఈనెల 27 నా ఛలో వరంగల్ సభను పురస్కరించుకుని బిఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు స్వగృహంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి పాల్గొన్న ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి కీలారు నాగేశ్వరరావు, వనమా రాఘవ ప్రసంగిస్తు, 27 నా ఛలో వరంగల్ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభలో పాల్గొనేందుకు తరలి వెళ్లే కార్యకర్తలకు దశదిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపిలు బాధవత్ శాంతి, మడివా సరస్వతి, భూక్యా సోనా, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపూరి రాజు గౌడ్ సొసైటి ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు సంకుబాపన అనుదీప్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, పాల్వంచ మండల అధ్యక్షులు పుసల విశ్వనాథం, మల్లేల శ్రీరాం మూర్తి, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ బత్తుల వీరయ్య, సూజాత నగర్ మండల కార్యదర్శి లావుడ్య సత్యనారాయణ, ఉర్థూఘర్ మాజీ ఛైర్మన్ అన్వర్ పాషా, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మాందర్ బండారి, వేముల ప్రసాద్, ముత్యాల ప్రవీణ్, నవతన్, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, సింధు తపస్వి, మూనీలా, తెలంగాణ ఉద్యమకారుడు యండి. హుస్సేన్, యండి. గౌస్, మల్లేల రవిచంద్ర, డీష్ నాయుడు, దాసరి నాగేశ్వరరావు, భూక్యా వీరన్న, ఆనంద్, నారకట్ల శేఖర్, డాబా శంకర్, కరాటే శ్రీను, కుంటటి శివ, కనుకుంట్ల నిర్మల, బత్తుల శ్రీనివాస్, సయ్యద్ అహ్మద్, ఆర్కే, తెలంగాణ గిరి, గంధ్రాతి మోహన్, పట్టా బాబు, రుక్మాందర్, మేకల నాగబాబు, పాండు రంగారావు, వెంకట నారాయణ, చందు, వీర్రాజు, నికిల్, మాజీ సర్పంచ్ మోతీ, బోందుగుల శ్రీధర్, దూడల కిరణ్, సురేందర్, ఆవునూరి చంద్రయ్య, కొయ్యడ శ్రీను, తమ్మిశెట్టి అశోక్, బొమ్మిడి రమాకాంత్, ఏనుగుల శ్రీను, సంతోష్ రెడ్డి, పెంటర్ రాజేష్, మాజీ యంపిటిసి దాంమ్లా, 1104 కోటి తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ నాయకులు హమీద్ కూతురు అకాల మరణం

## సంతాపం తెలిపిన కూసన



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – టీబీజీకేఎస్ నాయకులు హమీద్ కూతురు హైదరాబాదులో శనివారం అకాల మరణం చెందారు. ఆమె ఆమె భౌతిక దేహాన్ని టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసాన వీరభద్రం సందర్శించి పూలు మాల వేసి ఘన నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి,సంతాపం ప్రకటించారు.నివాళులర్పించిన వారిలో రవీందర్,సత్యనారాయణ, నటరాజ్, నాగరాజు, సమ్మయ్య, రాజయ్య, శ్రీను, సత్తిపండు తదితరులతోపాటు శ్రేయోభిలాషులు ఉన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని వివిధ అభివృద్ధి పనుల శంకు స్థాపనలు



ప్రారంభోత్సవం చేసిన జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం దత్తత గ్రామమైన పెనగడప గ్రామంను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు శనివారం సందర్శించారు. ఈ సందర్భంలో సి ఎండీ ఆదేశించిన విధంగా రెవెన్యూ బడ్జెట్ నుండి రూ 90 వేల వ్యయంతో అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడి పాఠశాలలో గ్రంథాలయ నిర్మాణాన్ని, రూ 2.2 లక్షల వ్యయంతో పెనగడప గ్రామంలోని అంగన్వాడి పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంధాలయమును ప్రారంభించారు. అనంతరం రామవరం లోని అంబేద్కర్ పార్క్ లో రూ 3.5 లక్షల వ్యయంతో నిర్మించిన వాకింగ్ ట్రాక్, టాయిలెట్స్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు అంబేద్కర్ పార్క్ ను ఆధునికరించి వాకింగ్ ట్రాక్ , టాయిలెట్స్ నిర్మాణం ద్వారా అక్కడికి వాకింగ్ కి వస్తున్న వారికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అలాగే ఈ ఆధునికరణ పనులకు సానుకూలంగా స్పందించి పనులను త్వరితగతిన పూర్తి చేయించిన జిఎం కి కృతజ్ఞతలు తెలియజేశారు రామవరం లోని గణేష్ చౌరస్తా లోని పార్క్ కు రూ 12 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్ టాయిలెట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం వారి పర్యటనలో ఆదేశించిన ప్రకారం గ్రంథాలయ ఏర్పాట్లను చేయాలని, ఎజిఎం(సివిల్) సిహెచ్.రామకృష్ణ కు తెలిపిన వెంటనే వారు వారి బృందంతో త్వరిగతిన పనులను పూర్తి చేసినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ గ్రంథాలయాలను పెనగడప గ్రామంలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని, అలాగే చిన్నారులకు వినోదాత్మక పాఠ్య పుస్తకాలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే అంగన్వాడి లోని చిన్నారులకు కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నామన్న వారి విజ్ఞప్తికి తమ వంతు సహాయంగా 20 కుర్చీలను వితరణ చేస్తున్నామని తెలియజేశారు. రామవరం లోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అక్కడ నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో ఉన్న అంబేద్కర్ పార్క్, గణేష్ చౌరస్తాలోని పార్క్ లను ఆధునికరణ కొరకు కార్మిక ప్రతినిధులు, రాజకీయ ప్రతినిధుల ద్వారా అనేక పర్యాయాలు వారి విజ్ఞప్తులను తెలియజేస్తూ దరఖాస్తులను ఇచ్చినారు. ఈ దరఖాస్తులను ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ ఆధునికరణ పనులను చేపట్టడం జరిగిందని ఈ పార్కులను వీక్షకులు అందరూ వినియోగించుకొని వారి ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ ఓ టి జి ఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, సివిల్ అధికారులు అచ్యుతరామయ్య, రాజారాం, యూనియన్ ప్రతినిధులు ఆకునూరి కనకరాజు, రాజశేఖర్ ఫిట్ సెక్రటరీ సిహెచ్ సాగర్, ఇతర ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని జయప్రదం చేయండి

మోదుగు జోగారావు





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 14న ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని జయప్రదం చేయాలని జయంతి ఉత్సవ కమిటి సభ్యులు మోదుగు జోగారావు పిలుపునిచ్చారు. బహుజనులలో విద్యావంతుడు,ప్రముఖ లాయర్ మారపాక రమేష్ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కన్వీనర్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో జరుగు 134వ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని బి.సి.,యస్.సి.,యస్.టి.,మైనార్టీ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.దీనిలో బాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు మోదుగు జోగారావు,నరాల రాజేష్ లు అంబేద్కర్ జయంతి కరపత్రాలు,ఆహ్వాన పత్రికలు ఇచ్చి ఆహ్వానించారు.

# కాంగ్రెస్ మైనారిటీ నాయకులపై వివక్ష చూపుతున్న డిఎం డబ్ల్యు సిపిఓ



**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ మైనారిటీ నాయకులపై డిఎం డబ్ల్యు సిపిఓ సంజీవ్ రావు వివక్ష చూపుతున్నారని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి. గౌస్ పాషా శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహనా సదస్సును ఎప్పుడో నిర్వహించాల్సిన ఉండగా ఆన్లైన్ ప్రక్రియ గడువు ముగుస్తున్న క్రమంలో అవగాహనా సదస్సును ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. అవగాహనా సదస్సు కు వస్తే తాము నిలదిస్తామనే ఆహ్వానించకుండా అవమానించారని మండిపడ్డారు.మైనారిటీ నాయకుల పట్ల ఉద్దేశ్య పూర్వకంగా చిన్నచూపు చూస్తున్న మీ పక్షపాత వైఖరిని మార్చుకోకపోతే జిల్లా కలెక్టర్ తో పాటుగా, రాష్ట్ర ఉన్నతాధికారులకు మీపై ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెఛరించారు.

# వనజీవి రామయ్య మృతికి సంతాపం తెలిపిన లగడపాటి





**లక్ష్మీదేవి పల్లి సూర్య ( మేజర్ న్యూస్) :** సామాన్య కుటుంబంలో జన్మించి విద్యార్థి దశ నుంచి పర్యావరణం పట్ల మక్కువ పెంచుకొని మొక్కలు ఒక మానవాళికే కాకుండా జీవ చరరాశులు ఈ విశ్వానికి దిక్సూచిగా నిలబడతాయని శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి పర్యావరణ ప్రేమికుడు లగడపాటి రమేష్ చంద్ అన్నారు. శనివారం పద్మశ్రీ వనజీవి రామయ్య హఠత్ మరణమ్ పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం ప్రకటించారు.తన తుది శ్వాస వరకు విత్తనాలు చల్లడం మొక్కలు నాటడం వాటిని సంరక్షించడమే తన జీవితం అర్థం పరమార్థమని నమ్మిన ప్రపంచ పర్యావరణ ప్రేమికుడు మన తెలుగు బిడ్డ కావడం. అది మన ఉమ్మడి ఖమ్మం జిల్లా బిడ్డ కావడం నిజంగా ఈ గడ్డమీద జన్మించిన మనందరం గర్వ కారణం గా భావించాల న్నారు. వారి ఆశయ సాధన కోసం మనమందరం మొక్కవోని దీక్షతో మొక్కలు నాటే ప్రక్రియను మనమందరం నిత్య దైనందిన జీవితంలో పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మన తర్వాతి తరానికి కూడా మార్గదర్శకంగా ఉండే విధంగా ప్రపంచ పర్యావరణాన్ని కాపాడడంలో కంకణ బదులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తూ వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భగవంతుడు వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాన న్నారు. సామాజిక సేవకులు లగడపాటి ఆహ్వానం మేరకు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసానికి విచ్చేసి వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి మొక్కలు నాటిన పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతుల తో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.